Youtube links of Sadguru Sri Nannagaru speeches on

Sri Ramakrishna Paramahamsa

శ్రీ రామకృష్ణ పరమహంస గూర్చి సద్గురు శ్రీ నాన్నగారి ప్రవచనాల

యూట్యూబ్ లింక్స్

The video name is given beside Sri Ramakrishna's photo. Please click the video name or the video icon to open the youtube link of Sri Nannagaru's speech. The text given below represents either the essence of the video or a quote from the video.

వీడియో పేరు శ్రీ రామకృష్ణుల ఫోటో పక్కన ఇవ్వబడింది. శ్రీ నాన్నగారి ప్రవచనం యూట్యూబ్ లింక్ ఓపెన్ చేయుటకు వీడియో పేరు లేక వీడియో బొమ్మ మీద క్లిక్ చేయగలరు. క్రింది వాక్యాలు ఆ వీడియో యొక్క సారాంశం లేదా ఆ వీడియో లోని ఒక సూక్తి అయి ఉంటుంది.



Sadguru Nannagaru quotes an example of Sri Ramakrishna where he states that he is bodiless

నాకు దేహం ఉన్నా నేను దేహ రహితుడిని అని చెప్పిన శ్రీ రామకృష్ణులు   సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Truth is sexless. Immortality is sexless. Self is sexless.

సత్యానికి సెక్స్ లేదు . అమరత్వాన్ని సెక్స్ లేదు . ఆత్మకు సెక్స్ లేదు.



Sadguru Nannagaru describes Sri Ramakrishna's spirituality as naked spirituality

శ్రీ రామకృష్ణుల ఆధ్యాత్మికతను naked spirituality గా వర్ణించడం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna’s spirituality is naked spirituality. He speaks out his thoughts as it is without any dress up.

శ్రీ రామకృష్ణులిది naked spirituality. ఉన్న వస్తువు గురించి ఉన్నట్లుగా మాట్లాడుతాడు గాని బట్టలు తొడగడు. వచ్చిన తలంపును as it is గా మాట్లాడేస్తాడు. dress up చేయడు.



Sadguru Nannagaru describes the Universality of Sri Ramakrishna

శ్రీ రామకృష్ణుల విశ్వాత్మ భావన వర్ణించు ఘట్టము సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



One who secures deathless spirit will not have any body consciousness.

Deathless spirit పొందిన వాడికి దేహ భావన ఉండదు.

4



Sadguru Sri Nannagaru narrates the details of Sri Ramakrishna's job and marriage

శ్రీ రామకృష్ణ పరమహంస ఉద్యోగం

మరియు పెళ్లి వివరాలు

సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sarada-Ramakrishna are referred to as Sita-Rama. However as per their destiny, their marriage got delayed. Sri Ramakrishna was 23 years and Sarada was 6 years old when the marriage took place. Despite such a big age gap, their marriage happened because everything is possible for Iswara (God).



శారద రామకృష్ణులను సీతా రాములు అంటారు. కాని దేహ ప్రారబ్ధాన్ని అనుసరించి వారికి పెళ్లి అవ్వడం లేట్ అయ్యింది. శ్రీ రామకృష్ణులకు 23 సంవత్సరాల వయస్సు, శారదా మాతకు 6 సంవత్సరాలు ఉండగా వారి పెళ్లి జరిగింది. వారిరువురి వయస్సులలో అంత బేధం ఉన్నా ఆ పెళ్లి జరిగింది ఎందుకంటే ఈశ్వరునికి అసాధ్యం అంటూ ఏదీ లేదు.



Sadguru Nannagaru narrates how Master Mahashaya met Sri Ramakrishna and started writing the Gospel of Sri Ramakrishna

మాస్టర్ మహాశయ శ్రీ రామకృష్ణులను ఎలా కలుసుకున్నారు, గొస్పెల్ అఫ్ శ్రీ రామకృష్ణ రాయడం ఎలా ప్రారంభించారు



Before coming to Sri Ramakrishna, if Master Mahashaya faced any domestic hardships, he felt like committing suicide. But after coming to Sri Ramakrishna, due to Sri Ramakrishna's grace, he learnt to face those hardships. He completely lost the thought to commit suicide.




శ్రీ రామకృష్ణుల దగ్గరకు రాక ముందు ఏవైనా కష్టాలు వస్తే మాస్టర్ మహాశయునికి చచ్చి పోవాలి అనిపించేది. కాని శ్రీ రామకృష్ణుల దగ్గరకు వచ్చిన తరువాత ఆయన అనుగ్రహం వలన ఆ కష్టాలను భరించడం నేర్చుకున్నాడు కాని చచ్చి పోవాలి అనే తలంపు మహాశయునికి పూర్తిగా పోయింది.



Sadguru Nannagaru narrates a wonderful teaching from the Gospel of Sri Ramakrishna

గొస్పెల్ అఫ్ శ్రీ రామకృష్ణ లోని శ్రీ రామకృష్ణులవారి అద్భుతమైన ప్రబోధన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



A devotee asked Sri Ramakrishna: 'How can this I be destroyed?' Sri Ramakrishna replied: 'How are you living now? Are you not living as the I (which you want to get destroyed)? As long as your life is based on the I, it cannot be lost. Stop living as the I. Then that I will be lost'.



నేను ఎలా నశిస్తుంది ? అని ఒక భక్తుడు శ్రీ రామకృష్ణులను అడిగితే ఆయన అన్నారు: 'నువ్వు ఇప్పుడు ఎలా జీవిస్తున్నావు? నేను గా జీవిస్తున్నావు కదా. నేను గా జీవించినంత కాలం ఆ నేను పోదు. నేను గా బతకటం మానేయి. అప్పుడు ఆ నేను పోతుంది'.



Sadguru Nannagaru describes Sri Ramakrishna's love for humanity and yearning for monastic disciples


శ్రీ రామకృష్ణుల విశ్వ ప్రేమ మరియు సన్యాస శిష్యుల గూర్చి తపన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Sri Ramakrishna's love for humanity is infinite. His love for humanity is without any expectation, pure and unconditional. Sri Ramakrishna is not an ordinary Guru. He is the Master who made the Masters.

శ్రీ రామకృష్ణులకు మానవ జాతి మీద హద్దులు లేని ప్రేమ. అది ప్రతిఫలాన్ని అపేక్షించని ప్రేమ, పవిత్రమైన ప్రేమ, మినహాయింపులు లేని ప్రేమ. శ్రీ రామకృష్ణులు మామూలు గురువు కాదు. ఆయన గురువులను తయారు చేసిన గురువు.



Sadguru Nannagaru describes Swami Vivekananda's first meeting with Sri Ramakrishna


శ్రీ రామకృష్ణుల స్వామి వివేకానందుల మొదటి సమావేశం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sarada-Ramakrishna are referred to as Sita-Rama. Swami Vivekananda – Ramakrishna are referred to as Nara-Narayana.



శారద-రామకృష్ణులను సీతా రాములు అని అంటారు. స్వామి వివేకానంద-రామకృష్ణులను నర-నారాయణులు అని అంటారు.



Sadguru Nannagaru narrates the conversations in the last days of Sri Ramakrishna


చివరి రోజుల్లో శ్రీ రామకృష్ణుల విశ్వాత్మ భావన తెలిపే సంఘటన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



In his last days, Sri Ramakrishna was unable to drink even the butter milk due to throat cancer. Then a devotee said: ' Though you have so many devotees at your service, we are not even able to make you eat or drink'. Then Sri Ramakrishna said: ' Why do you think that I should eat or drink only through this mouth? Is it not Me, who eats or drinks through the innumerable mouths in this world?' So, what existed there is the Universal I and not the individual I. It is the Universal Consciousness.




చివరి రోజుల్లో శ్రీ రామకృష్ణులకు కంఠంలో కాన్సర్ వచ్చి మజ్జిగ కూడా వెళ్లడం మానేసింది. అప్పుడు ఒక భక్తుడు అన్నాడు: 'ఇంతమంది భక్తులం ఉన్నాం కాని మీకు మజ్జిగ కూడా ఇవ్వలేకపోతున్నాం' అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: ఈ నోరే తినాలా? ప్రపంచం లో ఎన్ని నోర్లు ఉన్నాయి. ఆ నొరుల నుంచి అక్కడ తినేది నేనే కదా'. అంటే అక్కడ ఉన్నది individual i కాదు, అది Universal I. అక్కడ ఉన్నది Cosmic Consciousness.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna's answer to the question if Brahman is accessible to mind

లోపల ఉన్న పరబ్రహ్మము మనస్సుకు అందుతుందా అనే ప్రశ్నకు శ్రీ రామకృష్ణుల జవాబు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When a devotee asked: 'As per the Vedas, the Brahman inside us is beyond our mind and intellect. Is this correct?' Sri Ramakrishna replied: 'Brahman is not accessible to an impure mind. How can Narayana (Brahman) remain inaccessible to a pure mind? When the mind is pure, concentrated and sattvic, will Narayana still remain inaccessible to such a mind? If he remains inaccessible, can we call Him as Narayana (Brahman)?



'లోపల ఉన్న పరబ్రహ్మము మీ మనస్సుకు అందదు, బుద్ధికి అందదు అని వేదాల్లో ఉంది కదా' అని ఒక భక్తుడు రామకృష్ణులను అడిగితే ఆయన అన్నారు: 'అపవిత్రమైన మనస్సుకి అందదు. పవిత్రమైన మనస్సుకి అందకుండా ఎక్కడికి వెళ్తాడు నారాయణుడు? మనస్సు పవిత్రంగా, ఏకాగ్రంగా, నిర్మలంగా, శుద్ధ సాత్వికంగా ఉంటే ఆ మనస్సుకు నారాయణుడు అందకుండా పోతాడా? అలా అందకుండా పోతే వాడు నారాయణుడు అవుతాడా?



Sadguru Nannagaru quotes Saradadevi's answer to the question why her disciples didn't make progress


తమ శిష్యుల ఆధ్యాత్మిక పురోగతి గూర్చి శ్రీ శారదా దేవి సమాధానం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





When Sarada devi was asked: ‘Sri Ramakrishna’s devotees seem to have made a lot of spiritual progress compared to your devotees. Why is it so?’, Saradadevi replied: ‘Sri Ramakrishna selected the elephants and assigned me the ants. He selected the deserving people and gave me the worthless ones. His bulls are so sharp that they started running on being touched whereas my bulls are so dull that they don’t move despite being whipped. Still I don’t leave my devotees. Even they will get liberated, though it may get delayed’.

'శ్రీ రామకృష్ణుల శిష్యులలా మీ శిష్యులు ఆధ్యాత్మిక పురోగతి ఎందుకు చెందడం లేదు?' అని శ్రీ శారదాదేవిని అడిగితే ఆవిడ అన్నారు: 'శ్రీ రామకృష్ణులు ఏనుగులను లాగేసి నాకేమో చీమలను వదిలేసారు. Deserve అయ్యే వారిని తీసేసుకొని మిగితా వారిని నాకు వదిలేసారు. మంచి మంచి గిత్తలు లాగేసి, బండి లాగని గిత్తలు నాకు పడేసారు. ఆయన గిత్తలను ముట్టుకుంటే వెళ్లిపోతాయి. నా గిత్తలను కొట్టినా కదలవు. అయినా నేను వాళ్ళని విడిచి పెట్టలేదు. లేట్ అవ్వచ్చు అంతే కాని వీరు కూడా బాగుపడతారు'.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's meeting with Vidyasagar


విద్యాసాగర్ తో శ్రీ రామకృష్ణుల సమావేశం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





While speaking about Iswara Chandra VidyaSagar, Sri Ramakrishna said: ‘He is Compassionate. He has the good faculty of desiring the welfare of his fellow beings. But his tail is not yet cut. It means ‘I am the body’ thought is not yet gone in him. As he has not yet realized that God is the doer, he still feels ‘I am the doer’.

విద్యాసాగరుడు గురించి మాట్లాడుతూ శ్రీ రామకృష్ణులు అనిన మాటలు: 'వాడు దయాపూర్ణుడే. పదిమంది బాగుపడాలి అనే సద్బుద్ధి ఉన్నవాడే, కాని తోక ఇంకా తెగలేదు. తోక తెగడం అంటే 'దేహం నేను అనే తలంపు ఇంకా పోలేదు. కర్త భగవంతుడే అన్న విషయం తెలియక పోవడం వలన కర్త నేనే అనుకుంటున్నాడు’.



Sadguru Nannagaru gives 3 instances of Sri Ramakrishna tradition while describing about Compassion

దయాస్వరూపులను వర్ణిస్తూ శ్రీ రామకృష్ణ సాంప్రదాయం గూర్చి మూడు ఉదాహరణలు ఇచ్చిన సద్గురు శ్రీ నాన్నగారు



Sri Ramakrishna said: 'You may not be in a position to help a hundred people. As you are not able to help hundred people, don't give up the opportunity to help atleast one person because it is glorious to serve even one man.




శ్రీ రామకృష్ణులు అనేవారు: మీరు వందమందికి ఉపకారం చేయలేకపోవచ్చు. వంద మందికి సహాయం చేయలేమని చెప్పి కనీసం ఒక్కరికైనా సహాయం చేయడం మానకండి. ఒక్క మనిషిని సేవించగలగడం కూడా ఎంతో వైభవంతో కూడిన పని.



Sadguru Nannagaru describes Trikarana Shuddhi and guilelessness of Sri Ramakrishna


శ్రీ రామకృష్ణుల త్రికరణ శుద్ధి శక్తి మరియు నిష్కపటత్వం వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు






Sri Ramakrishna not only pointed out the tendencies of his devotees but also performed surgery and removed them. How did he get this power? He got this power from the congruence of thought, word and deed. They are not miracles but the power gained from the congruence of thought, word and deed.

రామకృష్ణుడు టెండెన్సీ గురించి మాట్లాడటమే కాదు ఆ టెండెన్సీ ని సర్జరీ చేసి తీసేసేవాడు. ఆ శక్తి ఆయనకు ఎక్కడ నుంచి వస్తుంది అంటే త్రికరణ శుద్ధి నుండి వస్తుంది. అది మహిమ కాదు. త్రికరణ శుద్ధి వలన వారికి ఆ శక్తి వస్తుంది.



Sadguru Nannagaru narrates conversations in the last days of Sri Ramakrishna


శ్రీ రామకృష్ణుని చివరి రోజుల్లోని సంభాషణలు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





In his last days, Sri Ramakrishna said: 'Naren, you must teach the world'. Then Naren replied: 'I am neither interested in giving lectures nor in writing books. It is enough if I get liberated. I am not fond of teaching. So I will not teach'. Sri Ramakrishna said: 'Have you become so petty minded to think about your salvation alone? You don't have any other personal work. You have come here only to do my work. If you are not interested in teaching, you need not teach. But your very bones will teach'.

చివరి రోజుల్లో శ్రీ రామకృష్ణులు అన్నారు: 'నరేన్ , నువ్వు ఈ ప్రపంచానికి ప్రబోధించాలి' అంటే నరేన్ అన్నాడు: నాకు ఉపన్యాసాలు చెప్పాలని, రచనలు చేయాలనే ఉద్దేశ్యాలు లేవు. నేను తరిస్తే చాలు.నాకు టీచింగ్ ఇష్టం లేదు. నేను టీచింగ్ చేయను'. శ్రీ రామకృష్ణులు అన్నారు: 'నీకు సొంత పని అంటూ ఏదీ లేదు. కేవలం నా పని చేయడానికే ఈ భూమి మీదకు వచ్చావు. కేవలం నీ మోక్షం గురించి ఆలోచించేంత కురచగా అయిపోయావా? నీకు టీచింగ్ ఇష్టం లేకపోతే మానేసేయి. నీ ఎముకలు ప్రపంచం అంతా తిరిగి ప్రబోధిస్తాయి'.



Sadguru Nannagaru narrates about Sri Ramakrishna's father's dream


శ్రీ రామకృష్ణుల తండ్రికి గదాధరుని స్వప్నదర్శనం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Lord Vishnu appeared in Sri Ramakrishna's father's dream and said: 'I will be born as your son'. When Sri Ramakrishna's father resisted due to his acute poverty, the Lord said: 'I am least bothered about your poverty. I am impressed with your purity'.



గదాధరుడు రామకృష్ణుని తండ్రికి స్వప్నంలో కనిపించి 'నేను నీకు పుత్రునిగా జన్మిస్తాను' అని అంటే రామకృష్ణుని తండ్రి అన్నాడు: 'నేను పేద వాడిని. నేను నిన్ను పోషించలేను. కనుక మా ఇంట్లో జన్మించవద్దు.' అప్పుడు గదాధరుడు అన్నాడు: 'నీలో ఉన్న పవిత్రత వల్లనే మీ ఇంట్లో జన్మిస్తాను. ఎవరో బాగా అన్నం పెడతారని నేను ధనవంతుల ఇంటికి వెళ్ళను'.



Sadguru Nannagaru narrates a childhood incident of Swami Vivekananda that depicts his fearlessness


స్వామి వివేకానంద యొక్క నిర్భయత్వం వివరించే బాల్యం లోని సంఘటన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





Swami Vivekananda's slogan is 'Be Fearless'. In his childhood, if he was told that there is a devil in the next room, he used to go and sit in that room. When asked why he behaved like that, he replied: 'Shouldn't I see the devil?'. So Swamiji was very stubborn and fearless since his childhood.

వివేకానంద స్లోగన్ 'నిర్భయంగా  ఉండండి'. చిన్నప్పుడు ఆ గోడ పక్కన దయ్యం ఉంది అంటే అక్కడికే వెళ్లి కూర్చునేవాడు. అక్కడ దయ్యం ఉంది అంటే అక్కడికే ఎందుకు వెళ్తావు? అంటే 'మరి ఆ దయ్యాన్ని చూడాలి కదా' అనేవాడు. వాడు మొండోడు, బండోడు.



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna mission got started


రామకృష్ణ మిషన్ ఎలా ప్రారంభం అయింది సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Who is a true Sanyasi? A person with the faculty to sacrifice – he alone can be called as a Sanyasi. Despite wearing white clothes, if a person has the faculty to sacrifice, he becomes a Sanyasi.



నిజమైన సన్యాసి ఎవడు ? త్యాగ బుద్ధి గలవాడే సన్యాసి. తెల్ల బట్టలు కట్టుకున్నా త్యాగ బుద్ధి ఉంటే వాడు సన్యాసి.



Sadguru Nannagaru narrates Swami Vivekananda's relationship with Tilak


స్వామి వివేకానంద మరియు బాల గంగాధర్ తిలక్ కు గల అనుబంధం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





Once, Tilak jokingly said with Swami Vivekananda: 'Swamiji your work is everlasting. So why don't we exchange our roles? You enter politics and I will accept Sanyasa'. Then Swamiji replied: 'God allots a particular task to each and everyone and that task happens through them only. So I cannot do your work and you cannot do my work'.

తిలక్ గారు స్వామీజీ తో సరదాగా అన్నారు: మీరు చేసే పని బాగుంది. అది ఎప్పటికీ ఉండిపోయేది. మీరు రాజకీయాల్లోకి వచ్చేయండి. నేను సన్యాసం స్వీకరిస్తాను'. అంటే స్వామీజీ అన్నారు: ' భగవంతుడు ఒకో శరీరానికి ఒకో పని కేటాయిస్తాడు. ఎవరికి ఏ పని కేటాయిస్తే వారి ద్వారా అదే పని జరుగుతుంది. కనుక నాకు కేటాయించిన పని నేను చేయాలి మీకు కేటాయించిన పని మీరు చేయాలి. నా పని మీరు చేయకూడదు, మీ పని నేను చేయకూడదు.



Sadguru Nannagaru describes Swami Vivekananda's Chicago journey and speech


స్వామి వివేకానంద చికాగో పయనం మరియు ప్రసంగం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



As Swami Vivekananda looked handsome and also was well educated, he used to get good marriage alliances. When Sri Ramakrishna was informed of these marriage alliances, Sri Ramakrishna said: 'Naren's bride is not born. So there is no question of his getting married'.



స్వామీజీకి చదువు అందం అన్నీ ఉన్నాయని మంచి మంచి పెళ్లిసంబంధాలు వచ్చేవి. రామకృష్ణునికి ఈ విషయం చెబితే: 'వాడికి పెళ్లికూతురు పుట్టలేదు. దారిన పోయే అమ్మాయిని లాక్కొచ్చి చేసుకోవాలి కాని వాడికి పెళ్లికూతురు పుట్టలేదు. కనుక వాడికి పెళ్లి అయ్యే అవకాశమే లేదు. ' అని అన్నారు.



Sadguru Nannagaru describes Swami Vivekananda's repentance in his inability to look after his mother


తల్లికి ఏమీ చేయలేక పోయాడని స్వామి వివేకానందుని తపన   సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Swami Vivekananda said with his mother: 'People may address you as Mother of Swami Vivekananda but I am aware of the fact that I have not provided you with any kind of happiness. I have always been the source of your disturbance and not Peace.

వివేకానందుడు తన తల్లితో అంటాడు: 'అందరూ నిన్ను వివేకానందుని తల్లి అని అనుకుంటారు కాని నా వల్ల నువ్వు  సుఖపడలేదు అన్న సంగతి నాకు తెలుసు. నా వల్ల నీకు అశాంతియే వచ్చింది కాని శాంతి రాలేదు'.



Sadguru Nannagaru narrates an incident when RK states that this entire creation is equivalent to mud


భగవంతునికి ఈ సృష్టి అంతా మట్టితో సమానం అని శ్రీ రామకృష్ణులు అనిన సన్నివేశం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






When the devotees asked: 'If Lord Krishna is incapable to protect his golden necklace from the thieves, then how can he protect us?', Sri Ramakrishna replied: 'For Lord Krishna, this entire creation is equivalent to mud. So how can He differentiate between gold and mud? Gold may be valuable from your perspective but not from the Lord's perspective. Leave aside Lord Krishna. I, myself have thrown several golden coins into the Ganges'.

'కృష్ణుడు తన బంగారు గొలుసునే దొంగల నుండి కాపాడు కోలేకపోయాడు ఇక మనలను ఏమి రక్షిస్తాడు?' అని భక్తులు అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: కృష్ణునికి ఈ సృష్టి అంతా కూడా మట్టితో సమానాం. అలాంటప్పుడు ఆయనకు మట్టికి బంగారానికి వ్యత్యాసం ఎక్కడిది? మీ కొలతలలో బంగారం గొప్పది అయి ఉండవచ్చు. ఎక్కడో కృష్ణుడి దాకా ఎందుకు? నేనే అనేక బంగారపు కాసులు గంగా నదిలో పడేసాను'.



Sadguru Nannagaru narrates the Taraka mantra uttered by Lord Shiva in Kasi as visualized by RK


చనిపోయాక కాశీలో శివుడు మన చెవిలో చెప్పే తారక మంత్రం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



In Kasi, Lord Shiva utters this Taraka mantra in our ears after our death: 'Raam, Raamaaya Namaha'. There is no need of including Omkara in this mantra. Raam itself is equivalent to Omkara. Sri Ramakrishna had narrated this after visualizing the same.




'చనిపోయాక కాశీలో శివుడు మన చెవిలో చెప్పే తారక మంత్రం: 'రామ్ రామాయ నమః'. ఇక్కడ ఓంకారం కూడా అవసరం లేదు. రామ్ అనేదే ఓంకారంతో సమానం. ఇది శ్రీ రామకృష్ణులు దర్శించి చెప్పిన మాట.



Sadguru Nannagaru mentions about Sri Ramakrishna's reaction on being called God

మీరు దేవుడు లేక మీరు దేవుడు కాదు అని అంటే శ్రీ రామకృష్ణుల స్పందన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Referring to Sri Ramakrishna, if anyone said: ‘ He is a good man but not God’, then Sri Ramakrishna did not react. However if anyone called Him Lord Rama, Sri Ramakrishna said: ‘ I wanted to remain secretive but you have traced Me out rightly. You have caught Me’.




‘మీరు మంచి మనిషే కాని మీరు దేవుడని అనుకోవడం లేదు’ అని ఎవరైనా అంటే శ్రీ రామకృష్ణులు ఏమీ అనేవారు కాదు. అదే ఎవరైనా ‘మీరు రాముడే’ అని అంటే శ్రీ రామకృష్ణులు అనేవారు: ‘నేను మరుగున కాలక్షేపం చేద్దాం అనుకున్నాను కాని నీకు దొరికేసాను. నువ్వు నన్ను పట్టేసావు’.



Sadguru Nannagaru quotes RK stating bad neighbours should not become obstacle for your sadhana


పొరుగువారు చెడ్డవారైనా మీ సాధన ఆగకూడదు అన్న శ్రీ రామకృష్ణులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






A devotee asked Sri Ramakrishna: ‘ My neighbours are not good. They keep disputing for trivial things. How can I continue my sadhana?’ Then Sri Ramakrishna said: ‘ In ancient times, the rishis used to perform penance in dense forests filled with wild animals. Are your neighbours more worse than those wild animals? Why should bad neighbours become an obstacle to your sadhana?’

ఒక భక్తుడు శ్రీ రామకృష్ణులతో అన్నాడు : 'మా పొరుగు వారు మంచివారు కాదు. మాట్లాడితే పోట్లాటకు వస్తారు. మేము సాధన ఎలా చేసుకోవాలి?' అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: 'పూర్వకాలంలో ఋషులు అనేక క్రూర జంతువులు ఉండే అరణ్యంలో తపస్సు చేసుకునేవారు. ఆ క్రూర జంతువుల కన్నా మీ పొరుగువారు చెడ్డవారా? మీ పొరుగువారు చెడ్డవారైతే నీ సాధన ఎందుకు ఆగాలి?'



Sadguru Nannagaru narrates why Sri Ramakrishna asked Swami Sharadananda to sit on his lap


శ్రీ రామకృష్ణులు స్వామి శారదానందను తమ వడిలో కూర్చోమనటానికి కారణం సద్గురు  శ్రీ నాన్నగారి మాటల్లో






Once Sri Ramakrishna asked Swami Sharadananda to sit on his lap. When Swami Sharadananda asked for the reason, Sri Ramakrishna replied: ‘ In future, you have to carry the burden of the entire Ramakrishna Mission. I want to test your capability in this regard- whether you will bravely forbear the hardships and take the organization forward or will run away timidly.

‘ఒకసారి శారదానంద స్వామిని శ్రీ రామకృష్ణులు తన వడిలో కూర్చోమన్నారు. ‘ఎందుకు కూర్చోమన్నారు?’అని అడిగితే శ్రీ రామకృష్ణులు ఇలా చెప్పారు: 'భవిష్యత్తులో రామకృష్ణ మిషన్ బరువంతా నువ్వే మోయాలి. అసలు నీకు ఎంత తూకం ఉందో, ఎంత సమర్థత ఉందో, కష్టాలన్నీ భరించి organization నడపగలవా లేక పిరికిపడిపోయి పారిపోతావా చూద్దామని నా ఒళ్ళో కూర్చోమన్నాను'.



Sadguru Nannagaru describes the Motherly love of Sri Sarada devi

శ్రీ శారదా దేవి మాతృ ప్రేమ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When Sri Sarada devi served some additional food to the monastic disciples, Sri Ramakrishna said: ‘ If you serve them additional food, they will become tamasic and fall asleep. Their sadhana will get ruined’. Sri Sarada devi then replied: ‘You are concerned about their sadhana whereas I am concerned about their hunger’.




సన్యాస శిష్యులకు ఎప్పుడైనా శారదా మాత ఒక పూరీ ఎక్కువ పెడితే, శ్రీ రామకృష్ణులు అనేవారు: ‘అలా ఎక్కువ పెడితే వారికి తమోగుణం వచ్చి నిద్రపోతారు.వారి సాధన పాడైపోతుంది’. అప్పుడు శారదా దేవి అన్నారు: ‘మీకు వారి సాధన కనిపిస్తుంది నాకేమో వారి ఆకలి కనిపిస్తుంది’.



Sadguru Nannagaru describes RK's reaction when he comes to know that Saradadevi is about to die

శారదా దేవి చనిపోతారు అని తెలిసినప్పుడు శ్రీ రామకృష్ణుల స్పందన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Once Sri Sarada devi fell sick terribly and everyone lost the hope of her recovery. When Sri Ramakrishna came to know about this, he said: ‘ Oh! Poor one. Will she leave this world without being liberated? If she leaves without gaining Jnana, what is the purpose of her arrival into this world?’ Sri Ramakrishna was not troubled due to his attachment for his wife. Rather he was more worried because she was leaving without securing Jnana. So Sri Ramakrishna became an Acharya.




శ్రీ శారదా మాత తీవ్రమైన అస్వస్తత చెంది ఉన్నారని, ఎక్కువ కాలం జీవించరని శ్రీ రామకృష్ణులకు చెబితే, శ్రీ రామకృష్ణులు అన్నారు : ‘అయ్యో పాపం, అయ్యో పాపం ఆ దేహం ఎందుకు వచ్చినట్లు? తరించకుండా వెళ్లిపోతుందా? జ్ఞానం సంపాదించకుండా వెళ్ళిపోతే ఆ శరీరం ఎందుకు వచ్చినట్లు?’ శ్రీ రామకృష్ణులకు భార్య చనిపోతుంది అనే బాధ కన్నా ఆవిడ వచ్చిన పని చూసుకోకుండా వెళ్లిపోతుందనే బాధ ఎక్కువగా ఉండింది. అందుకే శ్రీ రామకృష్ణులు ఆచార్యుడు అయ్యారు.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's words to Saradadevi in his last moments

శ్రీ రామకృష్ణులు తమ ఆఖరి ఘడియలలో శారదా మాతకు చెప్పిన మాటలు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



In his last moments, Sri Ramakrishna was gazing at Sri Saradadevi intensely. Then Sarada devi asked: 'Do you want to tell me something?' Sri Ramakrishna replied: 'What secrets can exist between us? You are as pure as fire. Don't regret over my death. You should also liberate some souls. You must play the role of a Guru'.




శ్రీ రామకృష్ణులు ఆఖరి ఘడియలలో శారదా మాతను తదేకంగా చూస్తుంటే శారదా మాత అన్నారు: 'మీరు నాకు ఏదైనా చెప్పాలి అనుకుంటే చెప్పండి'. అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: ' నీకు నాకు రహస్యాలు ఏమున్నాయి? నువ్వు అగ్నిహోత్రం. నేను చనిపోయాను అని ఏడుస్తూ కూర్చోటం మానేసి జీవకోటిని ఉద్ధరించే పని చేయాలి. గురుస్థానం ఆక్రమించాలి.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's reaction when Naren asked for his own liberation

నరేంద్రుడు తన మోక్షం గురించి అడిగితే శ్రీ రామకృష్ణుల స్పందన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






In his last days, Sri Ramakrishna asked Naren: ‘What do you want?’ Naren replied: ‘I want liberation’. Then Sri Ramakrishna replied: ‘ I thought you are a big man. But you seem to be so petty minded! Are you contended with your liberation alone? Then what about others? First, others will get liberated. Only after blessing them all, you will be granted liberation’.

చివరి రోజుల్లో శ్రీ రామకృష్ణులు నరేంద్రుడిని 'నీకేమి కావలి?' అని అడిగితే 'నాకు మోక్షం కావాలి' అని నరేంద్రుడు అన్నాడు. అప్పుడు రామకృష్ణులు అన్నారు: ' నరేన్ నువ్వు చాలా పెద్దవాడివి అనుకున్నా కాని ఇంత చిన్న వాడివా? నీకు మోక్షం ఇస్తే సరిపోతుందా? మరి మిగతా వారి సంగతి ఏమిటి ? వారి అందరినీ పంపిన తరువాతే నీకు'.



Sadguru Nannagaru mentions an incident where Sri Ramakrishna states that Naren is going to do my work

నరేంద్రుడు నా పని చేస్తాడు అని శ్రీ రామకృష్ణులు చెప్పిన సందర్భము సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



In his last days, if Sri Sarada devi cooked something to eat, Sri Ramakrishna first offered some food to Naren before he partook it. Sri Sarada devi who did not like this, asked Sri Ramakrishna: 'The food that you eat is meagre. How can you share it with Naren?' Sri Ramakrishna replied: 'Naren is going to do my work. So I am sharing my food with him'.




చివరి రోజుల్లో శారదా దేవి ఏదైనా వండి తెస్తే శ్రీ రామకృష్ణులు అది తినే ముందు నరేంద్రునికి కొంచం పెట్టేవారు. శారదా దేవి బాధపడుతూ అనేవారు: 'మీరు తినేదే చాలా తక్కువ కదా. అందులో నరేంద్రునికి కూడా పెడితే ఎలాగ ? అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు : నరేన్ నా పని చేస్తాడు. అందుకే నా అన్నంలో వాడికి వాటా పెడుతున్నాను'.



Sadguru Nannagaru mentions about a devotee's desire that shocks God also


ఈశ్వరునికి కూడా దిమ్మ తిరిగేలా కోరిక అడిగిన గట్టికారి భక్తుడు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





Sri Ramakrishna said: 'There are some devotees who are very intelligent. Being pleased by a devotee, when God wanted to grant him a boon, the devotee asked: ' Grant me a boon such that I can partake food in a golden plate with my great grand son'. Thus the devotee cleverly asked for three boons here: progression of his family, inheritance of huge wealth and a large life span'.

శ్రీ రామకృష్ణులు అన్నారు: భక్తులలో కూడా గట్టికారి భక్తులు ఉంటారు. భగవంతుడు ప్రత్యక్షమై ఒక భక్తుడిని వరం కోరుకొమ్మంటే, ఆ భక్తుడు ఇలా అడిగాడు: ' నా ముని మనవడితో బంగారు కంచంలో భోజనం చేసేలా వరం ప్రసాదించు స్వామి'. అంటే ఒకే దెబ్బకు మూడు కోరికలు కోరాడు : సంతాన అభివృద్ధి, ధనాభివృద్ధి, దీర్ఘ ఆయువు.



Sadguru Nannagaru states that as per Sri Ramakrishna it is enough if you faith in God's Existence


శ్రీ రామకృష్ణుల ప్రకారం భగవంతుడు ఉన్నాడని విశ్వసిస్తే చాలు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: 'Whether you eat a laddu horizontally or vertically, it's taste is always going to be sweet. Similarly without getting into the question whether God has a form or not, God has attributes or not, believe in God's existence. That is enough. Faithfulness is wealth and faithlessness is dust'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: మీరు మిఠాయి అడ్డంగా తిన్నా, నిలువుగా తిన్నా ఎలా తిన్నా ఒకటే తీపి కదా. అలాగే భగవంతుడికి రూపం ఉన్నా లేకపోయినా , గుణాలు ఉన్నా లేకపోయినా, ఆ గొడవల్లోకి వెళ్లకుండా భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడని విశ్వసించండి, సరిపోతుంది. విశ్వసించితే సొమ్ము లేకపోతే దుమ్ము.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna stating this rascal has found Me


ఇంత దుర్మార్గుడు కూడా నన్ను పట్టేసుకున్నాడు అన్న శ్రీ రామకృష్ణులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



A rogue asked Sri Ramakrishna: ‘How is your health?’ Then Sri Ramakrishna replied: ‘ I am unable to bear the pain due to cancer’. Then the rogue said: ‘ But I don’t see that pain in your eyes or on your face’. Sri Ramakrishna then replied: ‘This rascal has found me’. The rogue again said: ‘Though you call me a rascal, nothing hurts me now by your grace’.



ఒక దుర్మార్గుడు శ్రీరామకృష్ణులను ‘మీ ఆరోగ్యం ఎలా ఉంది?’ అని అడిగితే ‘కాన్సర్ బాధ పడలేకపోతున్నాను’ అని శ్రీ రామకృష్ణులు అన్నారు. అప్పుడు వాడు అన్నాడు: ‘మీ బాధ మీ కళ్ళల్లో గాని ముఖంలో గాని కనిపించడం లేదే’ అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: ‘ఇంత దుర్మార్గుడు కూడా నన్ను పట్టేసుకున్నాడు’. అప్పుడు వాడు అన్నాడు: ‘మీరు నన్ను దుర్మార్గుడు అని పిలిచినా నన్ను ఆ మాట గాయ పరచదు. మీ అనుగ్రహం వలన నాకు ఆ శక్తి వచ్చేసింది’.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna stating this ego resembles a pet dog


అహంకారం పెంపుడు కుక్క లాంటిది అన్న శ్రీ రామకృష్ణులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: 'Everyone wants to be a Master and none wants to be a worker. Everyone likes receiving and no one likes giving. So learn to be a worker rather than trying to be a Master. Learn to give also rather than just receiving'.




శ్రీ రామకృష్ణులు అన్నారు: పెత్తనాలు అందరూ నేర్చుకుంటున్నారు కాని పనిచేయడం ఎవరూ నేర్చుకోవడంలేదు. మింగేయడాలు అందరూ నేర్చుకుంటున్నారు కాని ఇవ్వడం ఎవ్వరూ నేర్చుకోవడంలేదు. పెత్తనాలు చేయడమే కాదు, ఎంతోకొంత పని నేర్చుకోండి. పుచ్చుకునే బుద్ధే కాదు, ఇచ్చే బుద్ధి కూడా నేర్చుకోండి.



Sadguru Nannagaru quotes Sri Sarada describing color of Sri Ramakrishna's body mind and attribute


శ్రీ రామకృష్ణుల దేహం మనస్సు గుణం యొక్క రంగులను వివరించిన శారదా మాత సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Sarada Devi said: ' Sri Ramakrishna's body is as white as milk. As Sri Ramakrishna is pure and guileless, his mind is also white. Sattva is predominant in Sri Ramakrishna. So his attribute is also white'.



శారదా మాత అన్నారు: ' పొదుగు కాడి పాలు ఎంత తెల్లగా ఉంటాయో శ్రీ రామకృష్ణుల దేహం కూడా అంత తెల్లగా ఉంటుంది. శ్రీ రామకృష్ణుల మనస్సు స్వచ్ఛంగా, కపట రహితంగా ఉంటుంది కాబట్టి ఆయన మనస్సు కూడా తెలుపే. శ్రీ రామకృష్ణులు సత్వగుణ ప్రధానుడు గనుక ఆయన గుణం కూడా తెలుపే'.



Sadguru Nannagaru narrates how SriRamakrishna asked devotees for a golden necklace for Sarada's sake

బంగారం మీద కాంక్ష లేకపోయినా శ్రీ రామకృష్ణులు శారద కోసం బంగారపు గొలుసు అడగటం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: 'All the Gurus resemble the mediators. A mediator unites the bride and bridegroom. Likewise a Guru unites a devotee and God. So all the Gurus resemble the mediators. Even I am a mediator'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: గురువులందరూ దళారీలే. పెళ్లికూతురిని పెళ్ళికొడుకుని దళారి చేరుస్తాడు. భక్తుడిని భగవంతుడిని కలిపే దళారి గురువు. గురువులందరూ దళారీలే. అలాగే నేను కూడా దళారీనే.



Sadguru Nannagaru narrates why Sri Sarada Devi is honored more than Sri Ramakrishna

శారదా దేవికి శ్రీ రామకృష్ణుల కన్నా ఎక్కువ గౌరవం ఎందుకు లభించింది సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





When Sri Sarada Devi arrived for the first time at Sri Ramakrishna's house, Sri Ramakrishna asked her: 'I want to lead a life transcending the nature (beyond attributes). Have you come here to degrade me to a sensual life?' Then Sri Sarada Devi replied: 'I have come here not to become the cause of your downfall but to facilitate in your spiritual upliftment'.

శారదా దేవి మొదటిసారి వచ్చినప్పుడు శ్రీ రామకృష్ణులు అడిగారు: 'నేను ప్రకృతికి (గుణాలకు) అతీతంగా జీవించాలి అనుకుంటున్నాను. నన్ను పడగొట్టేస్తావా?' అప్పుడు శారదా దేవి అన్నారు: ' ఓ రామకృష్ణ! నువ్వు ఇంద్రియాలను దాటి జీవించాలి అనుకుంటున్నావు. దానికి నా సహాయసహకారాలు అందించడానికి వచ్చాను. నువ్వు ప్రకృతిని దాటి వెళ్ళటానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు '.



Sadguru Nannagaru narrates two beautiful utterances of Swami Vivekananda

స్వామి వివేకానంద చెప్పిన రెండు అద్భుతమైన విషయాలు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Two wonderful utterances of Swami Vivekananda:
1) Truth can be realized only in the state of Samadhi.
2)When you see anyone's physical or mental suffering, you may not be in a position to help them. Still have Compassion towards them. If not, you will be referred as a demon and not as a mahatma.



స్వామి వివేకానంద చెప్పిన రెండు అద్భుతమైన విషయాలు:

1) సమాధి స్థితి లోనే సత్యం అనుభవంలోకి వస్తుంది.

2) ఎవరైనా శారీరికంగా గాని మానసికంగా గాని దుఃఖ పడుతూంటే, నీవు భౌతికంగా వారికి సహాయం చేయకపోయినా, వారిపట్ల సహానుభూతి నీకు కలగకపోతే, నీవు మహాత్ముడవు కాదు దురాత్ముడవు.



Sadguru Nannagaru quotes Swami Vivekananda stating read the lines on my forehead if possible

చేతనైతే తమ నుదిటి రాతలు చదవమన్న స్వామి వివేకానంద సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






A devotee asked Swami Vivekananda: ‘Some people glorify you and some other people belittle you. Which amongst them is right?’ Swamiji replied: ‘ Lord Brahma has written something on my forehead. Read it if possible. My life is driven and also comes to an end according to it. If you have that power to read them, you can do so. Else you can leave this place’.

ఒకరు స్వామి వివేకానందని అడిగారు: 'కొందరు మిమ్మల్ని గొప్పవారని మరికొందరు మిమ్మల్ని తక్కువ వారని అనుకుంటున్నారు. ఇందిలో ఏది నిజం?' అంటే స్వామీజీ అన్నారు: 'బ్రహ్మదేవుడు నా ముఖం మీద రాతలు రాసాడు. నీకు చదవకలిగే శక్తి ఉంటే వాటిని చదువు. ఈ ప్రశ్నలు వేయకు. బ్రహ్మదేవుడు రాసిన రాతల ప్రకారం నా జీవితం వెళ్ళిపోతుంది. ఆ రాత అవ్వగానే నా time ముగిసి పోతుంది. అది చదవ కలిగే శక్తి ఉంటే చదువు. లేకపోతే ఇక్కడ నుంచి వెళ్ళిపో.



Sadguru Nannagaru answers the question whether Swami Vivekananda is greater than Sri Ramakrishna

స్వామి వివేకానంద శ్రీ రామకృష్ణుల కంటే గొప్పవారా అనే ప్రశ్నకు సద్గురు శ్రీ నాన్నగారి సమాధానం





Some people consider Swami Vivekananda to be greater than Sri Ramakrishna. However, if you sum up all the writings, speeches of Swami Vivekananda, and the service-oriented activities of the other disciples, they will not even equal half of Sri Ramakrishna's life. People having such misconceptions lack introversion. Is it not true that the disciples derived their spiritual strength by contemplating Sri Ramakrishna? Forgetting this fact, few people consider Swamiji to be greater than Sri Ramakrishna merely because there are more of Swamiji's statues installed.

కొంతమంది రామకృష్ణుల కంటే వివేకానందుడు గొప్పవాడు అని అంటున్నారు. కాని వివేకానందుడు రాసిన గ్రంథాలు, ఆయన చేసిన ప్రవచనాలు, రామకృష్ణుల ఇతర శిష్యులు చేసిన సేవా కార్యక్రమాలు, ఇవన్నీ కలిపినా రామకృష్ణుని జీవితంలో సగం కూడా చేయవు. అలా అనుకునే వారికి లోచూపు లేదు. రామకృష్ణుడిని స్మరించినందుకే కదా ఆయన శిష్యులకు అంతటి శక్తి లభించింది. అది మరచిపోయి కేవలం వివేకానందునికి ఎక్కువ విగ్రహాలు ఉన్నాయని, రామకృష్ణుల కంటే వివేకానందుడు గొప్పవాడు అని అనుకుంటున్నారు.



Sadguru Nannagaru describes an incident when Pavahari Baba reprimanded Swami Vivekananda

పవహారి బాబా స్వామి వివేకానందను మందలించిన సందర్భం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Once Swami Vivekananda asked Pavahari Baba: ‘ Why do you sit in the cave without helping others?’ Pavahari Baba replied: ‘ What do you mean by help? Is it merely fulfilling the physical needs like food and clothing? If you introspect a little, you will find that destroying tendencies, reforming the thinking faculty and purifying the mind is the true help that can be rendered’.



ఒకసారి వివేకానంద స్వామి పవహారి బాబా ని అడిగారు: ' మీరు ఎవరికీ సహాయం చేయకుండా గుహలో ఎందుకు కూర్చున్నారు?' అంటే పవహారి బాబా చెప్పారు: ' శారీరికంగా బట్టలు భోజనం పెడితేనే సహకారమా? లోపలికి వెళ్లి చూస్తే వాసనాక్షయం చేసేవాడు, బుద్ధిని బాగుచేసేవాడు, మనస్సును పవిత్రం చేసేవాడు సహకారం చేసినట్లుకాదా? వీటిలో ఏది నిజమైన సహకారం?'



Sadguru Nannagaru quotes a Swamiji's reply when he was appreciated about RK Math constructions

ఒక స్వామిజీతో మఠాలు బాగా కడుతున్నారు అంటే ఆ స్వామీజీ సమాధానం సద్గురు శ్రీ నాన్నగారి





When Sri Nanangaru said with an RK Math Swami: ‘ The RK Maths that you are constructing look very good!’, the RK Math Swami replied: ‘The land has been allotted by the government. Do you think that we have constructed these buildings? We are zeroes. It is Sri Ramakrishna who worked through these bodies. Can we construct these buildings spending crores of rupees? See the old man hanging on the wall ( Sri Ramakrishna’s picture). It is He who is doing, using us as His instruments.

'రామకృష్ణ మఠాలు బాగా కడుతున్నారు' అని ఒక స్వామిజీతో నాన్నగారు అంటే, ఆ స్వామీజీ అన్నారు: ' మాకు స్థలం ప్రభుత్వం కేటాయించింది. కాని ఇవి మేము కట్టాము అనుకుంటున్నారా? మేము సున్నలం. రామకృష్ణుడు ఈ శరీరం ద్వారా చేయించాడు. ఇలా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి మేము కట్ట కలుగుతామా? ఆ గోడ మీద ఉన్న రామకృష్ణుని చూడండి. ఆయన మా ద్వారా చేయిస్తున్నాడు. మేము చేయడంలేదు'.



Sadguru Nannagaru narrates conversations between Sri Ramakrishna and Mahendranath Gupta

శ్రీ రామకృష్ణులు మహేంద్రనాథ్ గుప్త మధ్య జరిగిన సంభాషణ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Once Sri Ramakrishna asked: ' You are writing down my words. Mahendranath (M.), do you sense any ego in my words?' M. replied: ' I sense a little ego in your words. But why are you still protecting this ego? It is not for your sake. It is for our sake. Your ego is ready to get merged in the Divine. That little ego will not spoil you. You have retained it only for preaching us'.

ఒకసారి శ్రీ రామకృష్ణులు మహేంద్రనాథ్ గుప్తాను ఇలా అడిగారు: ' నువ్వు నా మాటలు రాసుకుంటున్నావు కదా. నా మాటల్లో నీకు అహంకారం కనిపిస్తుందా?' అంటే మహేంద్రనాథ్ అన్నారు: 'కొంచం అహంకారం కనిపిస్తుంది. కాని ఆ అహంకారాన్ని మీరు ఎందుకు కాపాడుకుంటున్నారు? అది మీకోసం కాదు, మాకోసం. మీరు భగవంతునిలో ఐక్యం అవ్వటానికి సంసిద్ధంగా ఉన్నారు. ఈ కొద్దిపాటి అహంకారం మాకు ప్రబోధించడానికే నిలబెట్టుకున్నారు'.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's reaction on being referred in a newspaper

న్యూస్ పేపర్ లో తమ పేరు వచ్చినందుకు శ్రీ రామకృష్ణుల ప్రతిస్పందన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





Sri Ramakrishna said with Bankim: ' I heard that you are writing about me in your daily local newspaper. I am illiterate. Why are you writing about me in your newspaper? Can your newspaper readers make me a Mahatma? Can these selfish, crooked cheaters and creatures make me great? God alone has that power to do so. If God intends to make me a Mahatma, can these cheaters and creatures stop it from happening? No'.

ఒకసారి శ్రీ రామకృష్ణులు బంకిం తో అన్నారు: ' ఈ మధ్య నా గురించి మీ దినపత్రికలో రాస్తున్నావు అని విన్నాను. నేను చదువురాని వాడను. నా గురించి ఎందుకు రాస్తున్నావు? నీ దినపత్రిక చదివేవారు నన్ను మహాత్ములుగా చేయగలుగుతారా? ఈ కపట స్వార్థపరులు, మోసగాళ్లు, జంతుప్రవృత్తి గలవారు నన్ను మహాత్ములుగా చేయగలుగుతారా? అది కేవలం భగవంతునికే సాధ్యం. భగవంతుడు నన్ను మహాత్ముడిని చేయాలి అనుకుంటే ఈ మోసగాళ్లు, జంతుప్రవృత్తి గలవారు ఆపగలరా? ఆపలేరు'.



Sadguru Nannagaru narrates the incident where Sri Ramakrishna describes Narendra's laughter

శ్రీ రామకృష్ణులు నరేంద్రుని నవ్వు ఎలా ఉందో  వివరించిన ఘట్టం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





One day Sri Ramakrishna started to a devotee's house with Mahendranath Gupta (M.) and Narendra. Suddenly little Narendra started laughing for no reason. M. was surprised and asked Sri Ramakrishna why Narendra is laughing. Sri Ramakrishna replied: 'Look at the beauty in his laughter. There is no land in his (Narendra's) mind; there is no wife in his mind; there is no money in his mind. That's why little Narendra's laughter seems to be so pure and natural'.

ఒకరోజు శ్రీ రామకృష్ణులు ఒక భక్తుని ఇంటికి మహేంద్రనాథ్ మరియు బుల్లి నరేంద్రునితో బయలుదేరారు. అకస్మాత్తుగా బుల్లి నరేంద్రుడు నవ్వటం మొదలు పెడితే, ఆ నవ్వుకు కారణం ఏమిటి అని మహేంద్రనాథ్ అడిగారు. శ్రీ రామకృష్ణులు అన్నారు: 'ఆ నవ్వులోని అందాలను చూడు. నరేంద్రుని మనస్సులో భూమి కొనుగోలు లేక స్త్రీ లేక డబ్బు మీద వ్యామోహం లేదు. అందుకే అతని నవ్వు అంత స్వచ్ఛంగా సహజంగా కనిపిస్తుంది.'



Sadguru Nannagaru quotes Sri Ramakrishna's reply to the people denying his words


తమ మాటను లెక్కచేయని వారికి శ్రీ రామకృష్ణుల జవాబు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






A devotee asked Sri Ramakrishna: 'How is it that some people are not accepting your preaching?' Sri Ramakrishna replied: ' It is alright that they are not accepting my words. But tell me, what are they doing? They are mad after the world. What else have they achieved except enjoying the worldly objects or earning money or enjoying sex and fame?'

ఒక భక్తుడు శ్రీ రామకృష్ణులను అడిగాడు: ' మీ ప్రబోధలను కొంతమంది స్వీకరించుటలేదు. ఎందుకంటారు?' అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: ' నా మాటలు వినకపోయినా పర్లేదు. కాని వారు ఏమి సాధిస్తున్నారో చెప్పండి? వారికి లోకం అంటే పిచ్చి. విషయభోగాలను అనుభవించడం లేక డబ్బు సంపాదించడం లేక కీర్తి కోసం పాకులాడడం - ఇవి తప్పించి వారు ఇంకేమి సాధించారో చెప్పండి?'



Sadguru Nannagaru describes the departure of Sri Ramakrishna

శ్రీ రామకృష్ణుల నిష్క్రమణ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో




The household devotees asked the direct disciples: ' All of you have heard so much about tattva from Sri Ramakrishna. How is it that you are all crying on his departure?' The direct disciples answered: ' We are not crying because we miss His form or voice. We miss that heavenly and unearthly love. We are crying because we miss the divine love behind His words'.




శ్రీ రామకృష్ణుల నిర్వాణానంతరం గృహస్థ భక్తులు సన్యాస శిష్యులను అడిగారు: ' మీరు గురువుగారి దగ్గర అంతటి తత్త్వ బోధ వినిన తరువాత కూడా శ్రీ రామకృష్ణుల వియోగంలో ఎందుకు ఇలా ఏడుస్తున్నారు?' అంటే సన్యాస శిష్యులు అన్నారు: ' మేము శ్రీ రామకృష్ణుల రూపం లేక వాణి కోల్పోయామని ఏడవటంలేదు. ఆయన అభౌతికమైన అలౌకికమైన ప్రేమను కోల్పోయాము అని ఏడుస్తున్నాము. ఆయన మాటల వెనుక దాగి ఉన్న దివ్యమైన ప్రేమను కోల్పోయాము అని ఏడుస్తున్నాము'.



Sadguru Nannagaru sings and explains a childhood song of Sri Ramakrishna

సద్గురు శ్రీ నాన్నగారు పాడుతూ వివరించిన శ్రీ రామకృష్ణుల బాల్య గీతం



Sri Ramakrishna said: 'Though I stay in this world, I don't belong to it. I am world less. There are several paths to know Govinda. But if you cling to the path of devotion, you will get rid of even the most dangerous and dreadful tendency'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: 'నేను ఈ ప్రపంచంలో ఉన్నా, ఈ ప్రపంచానికి సంబంధించిన వాడను కాను. నాది నిష్ప్రపంచ స్థితి. గోవిందుని తెలుసుకోడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. కాని భక్తి మార్గాన్ని అనుసరిస్తే మీలోని అతి బీభత్సమైన భయంకరమైన వాసనలు కూడా తొలగిపోతాయి.



Sadguru Nannagaru gives an instance where Sri Ramakrishna quotes himself as having transcended sex

శ్రీ రామకృష్ణులు సెక్స భావనను ఎంతగా అధిగమించారో ఉదాహరణతో వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు





When Sri Ramakrishna went and sat amid 4 women, they moved aside. Sri Ramakrishna asked them: 'Why are you not able to look upon me as a woman? Is it due to my beard? When there is a body, it will be either a male or a female body. But I am bodiless. As you consider yourselves to be a woman, you are looking upon me as a man'.

శ్రీ రామకృష్ణులు నలుగురు స్త్రీల మధ్యన వెళ్లి కూర్చుంటే వారు పక్కకు జరిగారు. అప్పుడు ఆయన వారిని అడిగారు: ' నన్ను స్త్రీగా ఎందుకు భావించలేకపోతున్నారు? అలా భావించడానికి నా గడ్డం అడ్డువస్తుందా? దేహం ఉంటే అది పురుష దేహం లేక స్త్రీ దేహం అవుతుంది. కాని నేను దేహం లేనివాడను. మీరు మిమ్మలను స్త్రీ గా భావిస్తున్నారు కనుక నన్ను పురుషుడు అనుకుంటున్నారు'.



Sadguru Nannagaru describes how Sri Ramakrishna has transcended the dualities


ద్వైత భావాన్ని శ్రీ రామకృష్ణులు ఎలా అధిగమించారో వర్ణించిన సద్గురు శ్రీనాన్నగారు





When Hriday repented for all his misdoings and cried, Sri Ramakrishna also cried along with him. When M. objected, Sri Ramakrishna said: 'Looking at his hardships, I cried out of compassion. Hriday has served me a lot. Let me remember only the right things and forget the wrong things that he has done to me. Do I still have friends and foes? Do I yet have duality?'

హృదయుడు తాను చేసిన తప్పులకు పశ్చాత్తాప పడుతూ ఏడ్చినప్పుడు, శ్రీ రామకృష్ణులు కూడా అతనితోపాటు ఏడ్చారు. దీనిని మహేంద్రనాథ్ గుప్త ఖండిస్తే శ్రీ రామకృష్ణులు అన్నారు: ' హృదయుడు నాకు ఎంతగానో సేవ చేసాడు . అతను పడే కష్టాలు చూసి దయ కలిగి అతనితో పాటు ఏడ్చేసాను. అతను నాకు చేసిన మంచినే గుర్తు పెట్టుకుని అతను చేసిన చెడు మరచిపోతాను. నాకు ఇంకా మిత్రులు శత్రువులు అనే భేదభావం ఉందంటావా? నాకు ఇంకా ద్వైత భావం ఉందంటావా?'



Sadguru Nannagaru describes how Girish acknowldges Sri Ramakrishna as Brahman

గిరీష్ చంద్ర ఘోష్ శ్రీ రామకృష్ణులను సాక్షాత్తు పరబ్రహ్మంగా గుర్తించడం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Once, Girish was drunk and rebuked Sri Ramakrishna in his intoxication. Yet Sri Ramakrishna visited him the next day. Then Girish said: ' I initially thought that you are also a common man like us. But it is not so. Oh! Ramakrishna deva, now I understand that you are not this body. You are Brahman'.




ఒకసారి గిరీష్ ఘోష్ త్రాగిన మైకంలో శ్రీ రామకృష్ణులను తిట్టాడు. అయినా అతనిని చూడటానికి మరుసటిరోజు శ్రీ రామకృష్ణులు వస్తే, గిరీష్ ఘోష్ అన్నాడు: ' మీరు మా వలె సామాన్య మానవుడు అని అనుకుని పొరబడ్డాను. కాని ఇప్పుడు అర్థం అవుతుంది. ఓ రామకృష్ణ దేవా! మీరు ఈ శరీరం కాదు. మీరు సాక్షాత్తు పరబ్రహ్మమే'.



Sadguru Nannagaru describes how Sri Ramakrishna declared Himself to be a Divine Incarnation


శ్రీ రామకృష్ణులు తమను తాము అవతార పురుషునిగా ప్రకటించిన సన్నివేశం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When a Pandit asked:' Did you get rid of your ego?' Sri Ramakrishna replied: 'I have been searching for the ego so that I can get rid of it. How much ever I searched, I could not find it. What shall I do when it is not visible? Had it existed, I would have found it. How can I find it when it did not exist?'



ఒక పండితుడు అడిగాడు: 'మీ అహంకారాన్ని పోగొట్టుకున్నారా?' అంటే శ్రీరామకృష్ణులుఅన్నారు: ' అహంకారాన్ని పోగొట్టుకుందామని ఎంతగానో వెదికాను. కాని ఎంత వెదకినా అహంకారం దొరకలేదు. అది కనిపించకపోతే నేను ఏమిచేయగలను? అది ఉంటే కనిపిస్తుంది. అది లేకపోతే ఎక్కడనుండి కనిపిస్తుంది?'



Sadguru Nanngaru narrates the 400 Rs. story offered by Swami Ramakrishnananda to Swami Vivekananda


స్వామి రామకృష్ణానంద 400 Rs స్వామి వివేకానందకు సమర్పించిన ఘట్టం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Once Swami Ramakrishnanada offered 400 Rs to Swami Vivekananda, who was reluctant to accept it. Before his death, Swamiji appeared in a vision to Swami Ramakrishnanada and said: 'O Shashi! I haven't utilized your 400 Rs. Please collect them. As a person doesn't care about his spittoon, I am leaving this body and going away'.

ఒకసరి స్వామి రామకృష్ణానంద సామి వివేకానందకు 400 Rs సమర్పించారు. స్వామి వివేకానందకు ఆ 400 Rs స్వీకరించడం ఇష్టం లేదు. తాము చనిపోయేముందు స్వామి వివేకానంద స్వామి రామకృష్ణానందకు కనిపించి అన్నారు: ' ఓ శశి! నీ 400 Rs నేను దేనికీ ఉపయోగించలేదు. కనుక వాటిని వెనక్కి తీసుకో. ఎవరైనా తాము ఉమ్ము వేస్తే మళ్ళీ ఆ ఉమ్మును ఏ విధంగా పట్టించుకోరో, అలాగే నేనూ నా దేహాన్ని విడిచి వెళ్ళిపోతున్నాను'.



Sadguru Nannagaru compares Bhagavan Sri Ramana and Sri Ramakrishna Paramahamsa

శ్రీ రామకృష్ణులను భగవాన్ రామణులను పోల్చిన సద్గురు శ్రీ నాన్నగారు



When anyone asked Sri Ramakrishna the authenticity of his preaching, Sri Ramakrishna revolted back and said: ' 'How dare you talk like this? Do you feel that I have told you lies? I always speak the truth only. How eligible are you to ask for proof of my preachings? My word itself is authentic. It is the final and ultimate word'.




ఎవరైనా శ్రీ రామకృష్ణులను తమ ప్రబోధములకు ప్రమాణం అడిగితే శ్రీ రామకృష్ణులు తిరగబడుతూ ఇలా అనేవారు: 'నా మాటలకు ప్రమాణం అడగటానికి ఎంత ధైర్యం నీకు? నేను అబద్ధాలు చెబుతున్నానా? నేను ఎప్పుడూ సత్యాన్నే పలుకుతాను. నా మాటలకు ప్రమాణం అడగటానికి నీకు తగిన అర్హత ఉందా? నా మాటే ప్రమాణం. అది final. నువ్వు ఇక వెళ్లొచ్చు'.



Sadguru Nannagaru explains why Sri Ramakrishna never honoured anyone on basis of their education


శ్రీ రామకృష్ణులు ఎవరినైనా వారి చదువు లేక అధికారం వలన గౌరవించక పోవడం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Sri Ramakrishna said: 'Will a tiger lose its cruelty or a snake lose its tendency to bite on attending a college? No. Likewise, your education doesn't transform your nature. Without such transformation, how can you gain Self Realization? You may be highly educated. But how are you within the heart- this is more important'.

శ్రీ రామకృష్ణులు అన్నారు: 'ఒక కాలేజీ వెళ్లినంత మాత్రాన పులికి తన క్రూరత్వం పోతుందా లేక పాముకు తన కాటువేసే స్వభావం పోతుందా? పోదు. అలాగే చదువుకున్నంత మాత్రాన నీ స్వభావంలో మార్పు వస్తుందా? రాదు. స్వభావంలో మార్పు రాకుండా నీకు ఆత్మ సాక్షాత్కారం ఎలా లభిస్తుంది? నువ్వు బాగా చదువుకొని ఉండవొచ్చు. కాని లోపల హృదయంలో ఎలా ఉన్నవో అది చాలా ముఖ్యం'.



Sadguru Nannagaru describes the human and divine affection of Sri Ramakrishna

శ్రీ రామకృష్ణుల మానవీయ మరియు దైవీ వాత్సల్యం వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు



When Sri Ramakrishna sought financial help from some rich people for the sake of Naren, Naren rebuked him for doing so. Sri Ramakrishna then replied to Naren: 'I will stop seeking money for your sake. Instead, I will beg for your sake'.



నరేంద్రునికి ఆర్థిక సహకారం అందించమని ధనవంతులైన కొందరిని శ్రీ రామకృష్ణులు అర్థిస్తే నరేంద్రునికి కోపం వస్తుంది. అప్పుడు శ్రీ రామకృష్ణులు అంటారు: ' నరేన్, నేను నీ కోసం ధనార్జన చేయను. దానికి బదులుగా నీ అన్నపానాల కోసం యాచిస్తాను'.



Sadguru Nannagaru describes why Sri Ramakrishna worshipped Holy Mother Sarada


శ్రీ రామకృష్ణులు శారదా మాతను ఎందుకు పూజించారు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: ' Sarada, Sarada, perhaps I married you to cook food for me. I don't have any money to share. I don't have any gold to get you some ornaments. I am unable to provide you any bodily comforts. Though I have nothing to give, you have no complaints and maintain your composure. So you are my Goddess'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: ' ఓ శారదా, శారదా. నేను నిన్ను పెళ్లి చేసుకున్నది కేవలం నీవు నాకు వంటచేసి పెట్టడానికేనేమో. నీకు ఇవ్వడానికి నా దగ్గర ఎటువంటి డబ్బులేదు. నీకు ఆభరణాలు చేయించడానికి నా దగ్గర ఎటువంటి బంగారము లేదు. నీకు ఇవ్వటానికి నా దగ్గర ఏమీ లేకపోయినా, నువ్వు ఎప్పుడూ ఎటువంటి ఫిర్యాదు చేయకుండా నీ సహనాన్ని కోల్పోలేదు. కనుక నీవే నా దేవతవు'.



Sadguru Sri Nannagaru describes Sri Ramakrishna's compassion for Master Mahashaya (M.)


మాస్టర్ మహాశయుని పట్ల శ్రీ రామకృష్ణుల దయను వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు





Initially, Sri Ramakrishna was hesitant to accept M. as his disciple because M. was married and had children. So Sri Ramakrishna observed M.'s behavior for one year. He was impressed with M.'s humility. Sri Ramakrishna said to M.: ' Whether you got married once or for a hundred times - it doesn't matter for me now. I will protect you at any cost. It is my responsibility to save you. I will not leave you'.

మాస్టర్ మహాశయునికి పెళ్లి అయి, పిల్లలు ఉన్నారని తెలిసి శ్రీ రామకృష్ణులు ఆయనను శిష్యునిగా స్వీకరించడానికి మొదట్లో సంకోచించారు. కాని ఒక సంవత్సరం పాటు మాస్టర్ మహాశయుని ప్రవర్తన గమనించి, ఆయన వినయ విధేయతల తో ప్రసన్నులై శ్రీ రామకృష్ణులు మాస్టర్ మహాశయునితో ఇలా అన్నారు : నువ్వు ఒక్కసారి కాదు, వందసార్లు పెళ్లి చేసుకున్నా పర్లేదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా నేను నిన్ను కాపాడుతాను. నిన్ను కాపాడటం నా బాధ్యత. నేను నిన్ను వదలను'.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna saying run away from thoughts that increase your ego

అహంకారాన్ని పెంచే తలంపుల నుండి పారిపోండి అనే  శ్రీ రామకృష్ణుల ప్రబోధన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: 'If you start getting thoughts like 'I am well educated, I am wealthy, I am an honorable person in the society' etc., run away from such thoughts as you run out on looking at a snake. What accompanies you after death? Your dharma and Jnana only. But nobody is concerned about them. It is only Maya'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: ' నేను బాగా చదువుకున్నాను, నేను చాలా ధనవంతుడిని, సమాజంలో చాలా గౌరవస్తుడిని - అని ఇలాంటి తలంపులు గనుక వస్తే, ఒక పాముని చూడగానే ఎలా పారిపోతావో అటువంటి తలంపుల నుండి కూడా పారిపో. చనిపోయాక నీతో పాటు వచ్చేవి  ఏమిటి? అది కేవలం నీ ధర్మం మరియు జ్ఞానం. కాని వాటి గొడవ ఎవరికీ లేదు. ఇదే మాయ'.



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna protected Swamiji from Pavahari Baba's miracles


పవహారి బాబా మహిమల నుండి శ్రీ రామకృష్ణులు స్వామీజీని కాపాడడం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When Swamiji decided to become Pavahari baba's disciple on being attracted by his miracles, Sri Ramakrishna appeared in Swamiji's dream and said: 'What did I preach and what is the goal of that preaching? Have you forgotten me and the teaching that I taught you throughout my life? Do you consider me dead? If my body is dead, do you consider me also as dead?' Swamiji then realized his mistake.




స్వామి వివేకానంద పవహారి బాబా చేసే మహిమలకు ఆకర్షితులై ఆయన శిష్యుడైపోదాము అనుకున్నప్పుడు శ్రీ రామకృష్ణులు స్వామి వివేకానందుల స్వప్నంలో కనిపించి ఇలా అన్నారు: ' నేను బోధించింది ఏమిటి? ఆ బోధ యొక్క గమ్యం ఏమిటి? నన్ను మరచిపోయావా? నేను నీకు జీవితాంతం ప్రబోధించింది మరచిపోయావా? నా దేహం చనిపోతే, నేను కూడా చనిపోయానని భావిస్తున్నావా?' అప్పుడు స్వామి వివేకానందకు తన పొరపాటు అర్థం అయింది.



Sadguru Nannagaru quotes strange utterances of Sri Ramakrishna while lighting his mother's funeral pyre


శ్రీ రామకృష్ణులు తమ తల్లి చితి పేరుస్తూ పలికిన వింత పలుకులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Before lighting the funeral pyre of his mother, Sri Ramakrishna saluted her feet and uttered some strange words. He didn't say: 'I feel blessed in being born to you.' Instead, He said: 'You are blessed indeed for giving me birth. You have carried God Himself (referring to Sri Ramakrishna) in your stomach. So you are blessed indeed'.



తమ తల్లి చితి పేర్చే ముందు శ్రీ రామకృష్ణులు ఆమెకు నమస్కరించి కొన్ని వింతైన మాటలు అన్నారు. 'నీ కడుపులో జన్మించినందుకు నేను ధన్యుడనయ్యాను' అని అనలేదు. ' నాకు జన్మనిచ్చినందుకు నీ జన్మ ధన్యమైంది. నీవు సాక్షాత్తు భగవంతుడినే నీ గర్భంలో మోసావు. కనుక నీ జన్మ నిజంగా పునీతమైనది' అని అన్నారు.



Sadguru Nannagaru quotes Swamiji's and Sri Ramakrishna's opinion regarding marriage


పెళ్లి గురించి శ్రీ రామకృష్ణులు మరియు స్వామి వివేకానందుల అభిప్రాయం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



If anyone asked Sri Ramakrishna: 'Without marriage, how will this creation continue?' Sri Ramakrishna replied: 'Didn't this creation exist before your birth? Won't this creation continue after your death? Who will drive this creation after your death? Accept that you cannot stay without getting married. Rather than accepting this truth, why do you talk about big things like creation?'



'పెళ్లి చేసుకోకపోతే ఈ సృష్టి ఎలా కొనసాగుతుంది?' అని ఎవరైనా శ్రీ రామకృష్ణులను అడిగితే ఆయన అనేవారు: ' నీవు పుట్టక ముందు ఈ సృష్టి లేదా? నీవు చనిపోయాక ఈ సృష్టి కొనసాగదా? నీవు చనిపోయాక ఈ సృష్టిని ఎవరు నడుపుతారు? పెళ్లిచేసుకోకుండా నీవు ఉండలేవు అని ఒప్పుకో. అలా ఒప్పుకోకుండా సృష్టి కొనసాగడం వంటి పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతావు?'



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna became an instrument of Mother Kali in preaching spirituality


శ్రీ రామకృష్ణులు ఆధ్యాత్మవిద్య ప్రబోధించడంలో కాళీమాత పనిముట్టువు అనిన సద్గురు శ్రీ నాన్నగారు



When a devotee asked Sri Ramakrishna: ' You are neither highly educated nor have you been taught by any Guru. How do you preach such profound truths?' Sri Ramakrishna replied: ' When a child takes its food, it's Mother keeps pushing the food within the plate such that the food becomes accessible to the child. Likewise, Mother Kali keeps pushing words from inside, and I speak them out'.




'మీరు పెద్దగా చదువుకోలేదు. గురువు దగ్గర విద్యాభ్యాసం చేయలేదు. అయినా ఇంతటి నిగూఢమైన సత్యాలు ఎలా చెబుతున్నారు?' అని శ్రీ రామకృష్ణులను అడిగితే ఆయన అన్నారు: ' కొందరు తల్లులు పిల్లల చేతికి అందేలా కంచంలోని అన్నం గెంటుతూ ఉంటారు. అలాగే నేనొక వాక్యం చెప్పాక నాలో ఉన్న అమ్మ ఇంకో వాక్యం గెంటుతుంది. అది అయిపోయాక ఇంకో వాక్యం గెంటుతుంది. రామకృష్ణుడు ఎవరయ్యా చెప్పడానికి, అక్కడ అమ్మ చెబుతుంది'.



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna visualized Mother Kali in everyone


శ్రీ రామకృష్ణులు అందరిలో కాళీ మాతను దర్శించిన రీతి సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When a devotee apologized for asking Sri Ramakrishna to bring him some flowers, Sri Ramakrishna replied: 'It was not you who asked me to bring flowers. It was Mother Kali who asked me to bring them. I did not offer those flowers to you; rather, I offered them to Mother Kali. So there is no need for you to make any apology'.




ఒక భక్తుడు (శ్రీ రామకృష్ణులను గుర్తించక) తనకు కొన్ని పూలు కోసుకు రమ్మన్నందుకు శ్రీ రామకృష్ణులను క్షమాపణ కోరాడు. అప్పుడు శ్రీ రామకృష్ణులు అన్నారు: ' పూలు తెమ్మని అడిగింది నువ్వు కాదు. అది అడిగింది ఆ కాళీ మాతయే. నేను ఆ పూలను నీకు సమర్పించలేదు. నేను సమర్పించింది కాళీ మాతకు. కనుక నీవు నాకు క్షమాపణ చెప్పనవసరం లేదు'.



Sadguru Nannagaru describes the devotion of Master Mahashaya


మాస్టర్ మహాశయుల భక్తిని వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు






When M. mixed Sri Ramakrishna's ashes with water and drank it, the people around him questioned his action. Then M. replied: ' Sri Ramakrishna is purest of the pure. I know very well how pure Sri Ramakrishna's body is. Leave about Sri Ramakrishna's mind. I am well aware of how purely that body (Sri Ramakrishna's) has lived. I have swallowed his ashes so that I may get at least some of his purity'.

శ్రీ రామకృష్ణుల భస్మ ధూళిని మహేంద్రనాథ్ గుప్త నీటిలో కలుపుకొని త్రాగారు. అలా చేయుటకు కారణం అడిగితే మహేంద్రనాథ్ అన్నారు: ' శ్రీ రామకృష్ణులు పవిత్రులలో పవిత్రమైనవారు. ఆయన దేహం ఎంత పవిత్రమైనదో నాకు బాగా తెలుసు. ఆయన మనస్సు వదిలేయండి. శ్రీ రామకృష్ణుల దేహం ఎంత పవిత్రంగా జీవించిందో నాకు బాగా తెలుసు. ఆ పవిత్రత నాకు ఇంతోకొంత లభిస్తుంది అనిపించి ఆయన భస్మ ధూళిని నీటిలో కలుపుకొని త్రాగుతున్నాను'.



Sadguru Nannagaru describes the Chicago address of Swami Vivekananda


స్వామి వివేకానంద చికాగో సమావేశాలకు ఎలా వెళ్లారో వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు



Swamiji was in a great dilemma of whether to attend the Chicago address or not. One night Sri Ramakrishna appeared to  Swamiji in a dream and was seen crossing the ocean. It indicated: 'I am clearing your path. Come to America'.




చికాగో సమావేశాలకు వెళ్లాలా వద్దా అనే సందిగ్ధంలో స్వామి వివేకానంద ఉన్నప్పుడు, ఒక రాత్రి శ్రీ రామకృష్ణులు స్వప్నంలో సముద్రం దాటుతున్నట్లుగా కనిపించారు. దాని అంతరార్థం 'నేను నీ మార్గం క్లియర్ చేస్తున్నాను. అమెరికాకు రా' అని శ్రీ రామకృష్ణులు అంటున్నారని స్వామీజీకి అర్థం అయ్యింది.



Sadguru Nannagaru quotes RK while stating that those who are selected by Guru can never fall


శ్రీ రామకృష్ణులు చెప్పిన కథ: గురువుచే ఎంపికైనవారు ఎప్పటికీ దిగజారరరు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



A mother had two children- one was an infant, another was grown up. One day, the mother was walking, carrying the infant in her arms and holding the grown up child with her hands. When a dog started barking at them, the grown-up child left his mother's hand out of fear and fell whereas the infant was safe in his mother's arm and did not fall. Whomever the Guru selects resembles the infant in his mother's arms. When the Guru chooses us, there is no question of fall.




ఒక తల్లి తన చంటి పిల్లాడిని ఎత్తుకుని, ఎదిగిన పిల్లాడిని చేయితో పట్టుకుని తీసుకెళ్తుంటే వారిని చూసిన ఒక కుక్క మొరిగిందట. చేయి పట్టుకున్న పిల్లవాడు పడిపోగా, చంకన ఉన్న పిల్లవాడు అలాగే ఉన్నాడట. చంకన ఉన్న పిల్లవాడు గురువు శిష్యుని ఎంచుకోవడానికి ప్రతీక. చేయి పట్టుకున్న పిల్లవాడు శిష్యుడు  గురువును  ఎంచుకోవడానికి ప్రతీక. గురువు మనలను ఎంచుకుంటే పడిపోయే ప్రసక్తే లేదు .



Sadguru Nannagaru quotes RK's instances and states understanding a saint is beyond our intellect


శ్రీ రామకృష్ణుల ఉదాహరణ చెబుతూ మహాత్ముల ప్రవర్తన మన బుద్ధికి అందదని వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు



When Narendra, out of reverence, garlanded Sri Ramakrishna, Sri Ramakrishna called him near and put back the same garland on Narendra. Then He asked Naren to put back the garland on him again. He repeated this four times. It resembled the garland exchange between the bride and bridegroom. Why did Sri Ramakrishna do so? It is only to shower His Grace. To understand this one needs introversion and the Jnana netra.




ఎప్పుడైనా నరేంద్రుడు శ్రీ రామకృష్ణులకు దండ వేస్తే, శ్రీ రామకృష్ణులు నరేంద్రుని పిలిచి తిరిగి ఆ దండ నరేంద్రుని మేడలో వేసేవారు. మళ్ళీ నరేంద్రుని ఆ దండను తీసి తనకు వేయమనేవారు. ఇలా 4-5 సార్లు చేయించేవారు. వారిని చూస్తే పెళ్ళికొడుకు పెళ్లికూతురు దండలు మార్చుకున్నట్లు ఉండేది. కేవలం తమ అనుగ్రహం ప్రసరింప చేయడానికే శ్రీ రామకృష్ణులు ఇలా చేసేవారు. ఇది అర్థం అవ్వడానికి అంతర్ముఖత్వం జ్ఞాననేత్రం అవసరం.



Sadguru Nannagaru gives two instances of Sri Ramakrishna's crooked lessness


శ్రీ రామకృష్ణుల నిష్కపటత్వం ప్రకటించే రెండు సన్నివేశాలు తెలిపిన సద్గురు శ్రీ నాన్నగారు





Two instances that depict Sri Ramakrishna to be completely crooked less: a) Sri Ramakrishna used to ask some intimate wealthy devotees to buy some golden ornaments for Sarada. b) If anyone informed Sri Ramakrishna about the marriage alliances for Narendra, Sri Ramakrishna said: 'As per mother Kali, Narendra should not get married. So disturb that marriage alliance'.

శ్రీ రామకృష్ణుల నిష్కపటత్వం ప్రకటించే రెండు సన్నివేశాలు: 1) ఎవరైనా సంపన్నమైన అంతరంగ భక్తులు వస్తే శారదాదేవికి బంగారపు గొలుసు చేయించమనేవారు. 2) నరేంద్రునికి పెళ్ళిసంబంధాలు చూస్తున్నారు అంటే, 'అమ్మ నరేంద్రునికి పెళ్లి అవ్వదు అని చెప్పింది. అందుకే ఆ సంబంధం చెడగొట్టండి' అని అనేవారు.




Sadguru Nannagaru talking about

Sri RamaKrishna's disciples

శ్రీ రామకృష్ణుల శిష్యుల గురించి

వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు



If any of the householder devotees bade goodbye to Sri Ramakrishna, he never uttered: 'Come again'. But when any of his direct disciples bade goodbye to Sri Ramakrishna, he said: 'Come again'. Sri Ramakrishna's attachment for his disciples was not worldly but was a divine attachment.




ఎవరైనా గృహస్థ భక్తులు శ్రీ రామకృష్ణుల వద్ద సెలవ పుచ్చుకుంటే 'మళ్ళీ రండి' అని శ్రీ రామకృష్ణులు అనేవారు కాదు. కాని అదే సన్యాస శిష్యులు సెలవ పుచ్చుకుంటే 'మళ్ళీ రండి' అని అనేవారు. సన్యాస శిష్యులతో శ్రీ రామకృష్ణులకు ఉన్న అనుబంధం లౌకికమైనది  కాదు, అది దివ్యానుబంధం.



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna taught salutation to a wealthy devotee

శ్రీ రామకృష్ణులు ఒక ధనవంతునికి నమస్కారం పెట్టడం ఎలా నేర్పారో వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు






A wealthy devotee used to visit Sri Ramakrishna. As Sri Ramakrishna was a poor brahmin, the wealthy devotee was reluctant to salute him. Sri Ramakrishna wanted to teach him salutation. So as and when he saw the wealthy devotee, Sri Ramakrishna would stand up and salute him. Thus the wealthy devotee was forced to salute Sri Ramakrishna in return. What did Sri Ramakrishna gain from this? Sri Ramakrishna did this only to teach him humility.

శ్రీ రామకృష్ణుల వద్దకు ఒక ధనవంతుడు వచ్చేవాడు. శ్రీ రామకృష్ణులు పేద బ్రాహ్మణుడు అయ్యేసరికి ఆ ధనవంతుడు నమస్కరించేవాడు కాదు. అతనికి నమస్కారం పెట్టడం నేర్పించడానికి ఆ ధనవంతుడు రాగానే శ్రీ రామకృష్ణులు లేచి నమస్కరించేవారు. అప్పుడు అతడు బలవంతాన నమస్కరించేవాడు. ఇందులో శ్రీ రామకృష్ణులకు కలసి వచ్చింది ఏమీ లేదు. కేవలం అతనికి వినయం నేర్పుటకు శ్రీ రామకృష్ణులు ఇలా చేసేవారు.



Sadguru Nannagaru describes Narendra's answer when asked whether he was studying well

బాగా చదువుతున్నావా అని శ్రీ రామకృష్ణులు అడిగితే నరేంద్రుని జవాబు వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు



Once Sri Ramakrishna asked Naren: 'Are you studying well?'. Narendra then replied: ' If you have any tablet that makes me forget all my learning, please give me so that I will consume it and forget everything that I have learned till now.'



ఒకసారి శ్రీ రామకృష్ణులు నరేంద్రుడిని 'బాగా చదువుకుంటున్నావా?' అని అడిగితే నరేంద్రుడు అన్నాడు: 'ఇంతవరకు చదువుకున్నది మరచిపోడానికి ఒక tablet ఉంటే ఇవ్వండి, అది మింగేసి మరచిపోతాను'.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna stating how dare you compare my love with parental love

నా ప్రేమను తల్లితండ్రుల ప్రేమతో ఎలా పోలుస్తారని అడిగిన శ్రీ రామకృష్ణులు సద్గురు శ్రీ నాన్నగారు మాట





When the devotees asked Sri Ramakrishna: 'As parents feed their children, are you also providing Naren with a laddu?', Sri Ramakrishna replied: ' Parent's love constitutes selfishness. They expect that their children will look after them in their old age'. Do you think that I am feeding Naren with such expectations? How dare you compare my love with the parent's love?'

'తల్లితండ్రులు తమ బిడ్డలకు తినిపించినట్లు మీరు కూడా నరేంద్రునికి లడ్డు తినిపిస్తున్నారా?' అని శ్రీ రామకృష్ణులను అడిగితే శ్రీ రామకృష్ణులు అన్నారు: 'తల్లితండ్రుల ప్రేమ స్వార్థంతో కూడినది. ముసలితనంలో తమ పిల్లలు తమకు ఆశ్రయం ఇస్తారని ఆశిస్తారు. అలా నేను స్వార్థంతో  నరేంద్రునికి తినిపిస్తున్నాను అంటావా? నా ప్రేమను తల్లితండ్రుల ప్రేమతో పోల్చుటకు  ఎంత  ధైర్యం నీకు ?'



Sadguru Nannagaru mentions how Sri Ramakrishna transferred his entire spiritual energy to Narendra

తమ ఆధ్యాత్మిక శక్తినంతా నరేంద్రునికి ధారపోసిన శ్రీ రామకృష్ణులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



In his last days, Sri Ramakrishna gave away his entire spiritual strength to Swami Vivekananda and said: ' O Naren, He who was Rama, he who was Krishna is this Ramakrishna. I have given you everything (entire spiritual strength) that I had. Why? So that you will become a benefactor of humanity and preach the world'.




ఆఖరి రోజుల్లో తమ ఆధ్యాత్మిక శక్తినంతా నరేంద్రునికి ధారపోసి శ్రీ రామకృష్ణులు అన్నారు: ' ఎవరైతే రాముడో, ఎవరైతే కృష్ణుడో వాడే ఈ రామకృష్ణుడు. నరేన్, నా సర్వస్వాన్ని(సమస్త ఆధ్యాత్మిక శక్తిని) నీకు ధారపోసాను. ఎందుకు? నువ్వు పదిమందికి ఉపయోగపడుతావని, మానవాళికి ప్రబోధిస్తావని'.



Sadguru Nannagaru narrates Sri Ramakrishnas reaction towards those who did not like seeing him naked

తమను బట్టలు లేకుండా చూడలేని వారికి శ్రీ రామకృష్ణుల సమాధానం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sometimes Sri Ramakrishna used to sit nakedly. He then looked like a one-year-old child. However, if any of the devotees didn't like seeing him naked, Sri Ramakrishna said: ' You need not salute me. You can go away but don't make noise and don't make a fuss. Go out as silently as you came in'.



కొన్నిసార్లు శ్రీ రామకృష్ణులు బట్టలు లేకుండా తమ ఇంట్లో కూర్చునేవారు. అప్పుడు ఆయన ఒక సంవత్సరం పిల్లవాడిలా కనిపించేవారు. అది చూడలేని వారితో శ్రీ రామకృష్ణులు అనేవారు: 'మీరు నన్ను చూడలేకపోతే ఇక్కడ నుంచి వెళ్లిపోండి. నాకు నమస్కరించలేకపోయినా పర్లేదు. కాని అల్లరి చేయకండి. ఎంత నిశ్శబ్దంగా ఇక్కడికి వచ్చారో అంతే నిశ్శబ్దంగా ఇక్కడి నుండి వెళ్లిపోండి '.



Sadguru Nannagaru mentions the cause behind RK Math great deeds is the noble thought of Rani Rasmani

రామకృష్ణ మఠం ఇంతటి ఘన కార్యాలకు కారణం రాణి రాసమణి సత్సంకల్పం అనిన సద్గురు శ్రీ నాన్నగారు






The good deeds you do will continue even after your death if done with a noble heart and good intentions. Had Rani Rasamani not constructed the Kali temple, Sri Ramakrishna wouldn't have existed. Without Ramakrishna, Vivekananda wouldn't have existed. Without Vivekananda, the Ramakrishna Math and Mission wouldn't have existed. Without them, millions of people would not have got benefitted. So all this originated from the noble thought of Rani Rasamani.

మీకు సహృదయం సద్బుద్ధి ఉండి ఏదైనా మంచి పనిచేస్తే, మీ శరీరం పడిపోయినా ఆ మంచిపని కొనసాగుతుంది. రాణి రాసమణి గుడి కట్టకపోతే రామకృష్ణుడు లేడు. రామకృష్ణుడు లేకపోతే వివేకానందుడు లేడు. వివేకానందుడు లేకపోతే రామకృష్ణ మఠం మరియు మిషన్ లేదు. రామకృష్ణ మఠం మరియు మిషన్ లేకుండా లక్షలాది మందికి జరిగే ఉపకారాలు ఉండవు. ఇదంతా రాణి రాసమణి సత్సంకల్పం నుండి వచ్చింది.



Sadguru Nannagaru narrates how Sri Ramakrishna asked Mother Kali for Akshara


శ్రీ రామకృష్ణులు కాళికా మాతను అక్షరం కావాలి అని అడుగుట సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Once, Mother Kali asked Sri Ramakrishna: ' Do you want the Kshara or the Akshara?' Not knowing the difference between the two, Sri Ramakrishna did not answer her. Later, when the Gurus told the difference, i.e., Kshara implies temporary (body, mind) and Akshara means permanent (God/Self), Sri Ramakrishna asked Mother Kali for Akshara.

ఒకసారి కాళికా మాత 'నీకు క్షరం కావాలా? లేక అక్షరం కావాలా?' అని అడిగితే శ్రీ రామకృష్ణులకు ఆ రెండిటి మధ్య బేధం తెలియక ఏదీ అడగలేదట. తరువాత గురువులను అడిగి క్షరం అంటే నశించేది (శరీరం,మనస్సు), అక్షరం (పరమాత్మ) అంటే శాశ్వతమైనది అని తెలుసుకొని 'నాకు అక్షరం కావాలి' అని కాళికా మాతను శ్రీ రామకృష్ణులు అడిగారట.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's affection for Keshav Chandra Sen


కేశవ్ చంద్ర సేన్ పట్ల శ్రీ రామకృష్ణుల ఆప్యాయత సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



When Keshav Chandra Sen wrote about Sri Ramakrishna in his newspaper, Sri Ramakrishna said: ' Whoever has to come here will arrive at the appropriate time. You need not write about me in the newspaper'. When Sri Ramakrishna heard about Keshav Chandra Sen's ill-health, Sri Ramakrishna said: ' I need not go to Calcutta anymore. Even if I go to Calcutta, where shall I go and whom shall I talk with?'



కేశవ్ చంద్ర సేన్ తన దినపత్రికలో శ్రీ రామకృష్ణుల గూర్చి రాస్తే శ్రీ రామకృష్ణులు అన్నారు: ' ఎవరికి time వస్తే వారు నా దగ్గరకు వస్తారు . ప్రత్యేకంగా నా గురించి మీ newspaper లో రాయనవసరం లేదు'. కేశవ్ చంద్ర సేన్ త్వరలో చనిపోతారు అని విని శ్రీ రామకృష్ణులు అన్నారు: ' ఇక కెలకత్తాకు వెళ్లనక్కర్లేదు. ఒకవేళ వెళ్లినా ఎవరింటికి వెళ్ళాలి? ఎవరితో మాట్లాడాలి?'



Sadguru Nannagaru quotes a remarkable utterance of Sri Ramakrishna

శ్రీ రామకృష్ణుల అమోఘమైన వాక్కులు వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు



Sri Ramakrishna laughingly said: ' I am greatest of all the fools. Probably it is due to my foolishness that I have more faith in God. Had I been intelligent like all of you, I would not have developed this much faith in God'.




శ్రీ రామకృష్ణులు నవ్వుతూ అనేవారు: 'తెలివి తక్కువ వారిలో అతిపెద్ద తెలివితక్కువ వాడిని నేను. ఈ తెలివితక్కువతనం వల్లనే నాకు ఈశ్వరుని మీద నమ్మకం కుదిరిందేమో. మీకు ఉన్నట్లు నాకు తెలివితేటలు ఉంటే ఈశ్వరుని మీద ఈ విశ్వాసం కలిగి ఉండేది కాదేమో?'



Sadguru Nannagaru describes the bold answers and actions of Swami Vivekananda


స్వామి వివేకానంద సాహసపూరిత సమాధానాలు మరియు చేష్టలు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Once, an American asked Swami Vivekananda: 'How was Karna born to Kunti even before her marriage?' Then Swamiji replied: ' Even I was born to my mother before her marriage and thrown into the sea. I swam across that sea and came here to reform people like you'.



స్వామి వివేకానందను ఒక అమెరికన్ అడిగాడు: ' కుంతీ దేవికి పెళ్లి అవ్వక మునుపే కర్ణుడు ఎలా జన్మించాడు?' అంటే స్వామీజీ అన్నారట: 'మా అమ్మ కూడా పెళ్లి అవ్వక మునుపే నన్ను కని సముద్రంలో పడేసింది. ఆ సముద్రాన్ని ఈదుకుంటూ నీలాంటి వారికి బుద్ధి చెప్పడానికే నేను ఇక్కడికి వచ్చాను'.



Sadguru Nannagaru narrates the loving conversation between Swami Vivekananda and Latu


స్వామి వివేకానంద మరియు లాటూ మధ్య ప్రేమపూరిత సంభాషణ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో





After Swami Vivekananda came back from America, Latu hesitated to go near Swamiji due to his inferiority complex of being uneducated. Then Swamiji called him and said: ' Will I become superior merely by my education or wealth or American visit? You are my (same old) Latu, and I am your (same old) Naren'.

స్వామి వివేకానంద అమెరిగా నుండి తిరిగి వచ్చాక, తాను చదువు రానివాడని స్వామీజీకి దూరంగా ఉండటం మొదలుపెట్టాడు. అప్పుడు స్వామీజీ లాటును దగ్గర పిలిచి ఇలా అన్నారు: ' నా చదువు వలన గాని, డబ్బు వలన గాని, అమెరికా యాత్ర వలన గాని నేను పెద్ద వాడిని అయిపోతానా? నువ్వు ఎప్పటికీ కూడా నా లాటువు, మరియు నేను ఎప్పటికీ కూడా నీ నరేంద్రుడిని'.



Sadguru Nannagaru narrates Sri Ramakrishna's immortal words spoken to Subregistrar

శ్రీ రామకృష్ణులు సబ్ రిజిస్ట్రార్ తో పలికిన అమృత వాక్కులు సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Sub-registrar: Please give your signature.
RK: Why should I give my signature?
Sub-registrar: It is because you are the co-owner of the land getting sold.
RK: An individual with body consciousness may own land, but can the Supreme Consciousness own it?

సబ్రిజిస్ట్రార్: మీ సంతకం కావాలి.

శ్రీరామకృష్ణులు: దేనికి?

సబ్రిజిస్ట్రార్: ఏ భూమి అమ్మపడుతుందో దానికి మీరూ వాటాదారులు కదా.

శ్రీరామకృష్ణులు: దేహబుద్ధి తో ఉన్న జీవుడికి భూమి సొంతం అవ్వచ్చు గాని విశ్వ చైతన్యానికి భూమి సొంతం అవుతుందా?



Sadguru Nannagaru narrates


Sri Ramakrishna's answer to Naren

for the question if he has seen God

మీరు దేవుడిని చూసారా అని నరేంద్రుడు

అడిగినప్పుడు శ్రీ రామకృష్ణుల సమాధానం

సద్గురు శ్రీ నాన్నగారి మాటల



When Narendra asked Sri Ramakrishna: 'Have you seen God?', Sri Ramakrishna replied: 'Yes. I have seen God as clearly as we can see each other. Leave these questions aside. You are my Naren, and I am your Ramakrishna. Can you view the all-pervading God with your naked eyes? No. As you look into the streets through a window, look at the all-pervading God through Me'.




'మీరు దేవుడిని చూసారా?' అని నరేంద్రుడు అడిగినప్పుడు శ్రీ రామకృష్ణులు అన్నారు: ' చూసాను. నిన్ను నేను, నన్ను నీవు ఎంత స్పష్టంగా చూడగలుగుతున్నామో అంత స్పష్టంగా చూసాను. ఈ ప్రశ్నలు పక్కకు పెట్టు. నువ్వు నా నరేంద్రుడివి, నేను నీ రామకృష్ణుడను. అంతటా వ్యాపించిన భగవంతుడిని నీ మాంసపు నేత్రాలతో చూడగలవా? లేదు. ఒక కిటికీ లోనుండి బయట వీధుల్లోకి ఎలా చూస్తావో, అంతటా వ్యాపించిన భగవంతుడిని నా ద్వారా చూడు'.



Sadguru Nannagaru narrates what to choose when there is a conflict between brain and heart


మెదడుకు హృదయానికి ఘర్షణ వస్తే ఏమి చేయాలో తెలిపిన సద్గురు శ్రీ నాన్నగారు



Sri Ramakrishna said: ' If there is a conflict between your brain and heart, listen to your heart. There are chances to get misguided by your brain but not by your conscience, i.e., heart'.




శ్రీ రామకృష్ణులు అన్నారు: ' మీ మెదడుకి హృదయానికి ఘర్షణ కలిగితే, మీ మెదడు చెప్పిన మాట పట్టించుకోనక హృదయం చెప్పిన మాట వినండి. మీ మెదడు కుయుక్తులు పన్నవచ్చు కాని మీ హృదయం ఎప్పుడూ కరెక్ట్ గా చెబుతుంది'.



Sadguru Nannagaru describes how Sri Ramakrishna in his last days clarified Narendra's doubts


చివరి రోజుల్లో నరేంద్రుని సందేహ నివృత్తి శ్రీ రామకృష్ణులు ఎలా చేసారో సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Looking at Sri Ramakrishna's suffering, when Narendra doubted whether Sri Ramakrishna was a God incarnation or not, Sri Ramakrishna read his thoughts and said: ' He, who was Rama and He, who was Krishna is this Ramakrishna. I am not saying this from the perspective of Advaita. If Rama and Krishna descended to slay the external demons, this Ramakrishna has descended to slay the internal demons'.

చివరి రోజుల్లో శ్రీ రామకృష్ణులు పడే బాధ చూసి, ఆయన అవతార పురుషుడేనా అనే సందేహం నరేంద్రునికి కలిగింది. అప్పుడు నరేంద్రుని తలంపులను చదివిన రామకృష్ణులు ఇలా అన్నారు: ' ఎవడైతే రాముడో, ఎవడైతే కృష్ణుడో, వాడే ఈ రామకృష్ణుడు. అది నీ అద్వైత పరంగా కాదు. రాముడు, కృష్ణుడు బయట రాక్షసులను సంహరించడానికి వస్తే, ఈ రామకృష్ణుడు లోపల రాక్షసులను సంహరించడానికి వచ్చాడు'.



Sadguru Nannagaru quotes Sri Saradadevi's answer regarding what Sri Ramakrishna did in the nights


రాత్రుళ్ళు శ్రీ రామకృష్ణులు ఏమి చేసేవారో వివరించిన శారదా మాత సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Holy Mother Sarada and Sri Ramakrishna used to sleep in the same room. When a devotee asked Sarada Devi: 'What does Sri Ramakrishna do in the nights?', Sarada Devi replied: ' Sri Ramakrishna forgets that his wife sleeps in the same room. Though he preaches the devotees throughout the day, he enters into deep samadhi in the nights, becoming completely unaware of his body and mind'.

శ్రీ రామకృష్ణులు మరియు శారదా మాత కొన్ని రోజులు ఒకే గదిలో పడుకునేవారు. అప్పుడు రాత్రుళ్ళు శ్రీ రామకృష్ణులు ఏమి చేస్తారు? అని అడిగితే, శారదా మాత అన్నారు: ' శ్రీ రామకృష్ణులకు భార్య పక్కనే ఉందనే ధ్యాస కూడా ఉండదు. పగలంతా భక్తులకు బోధించినా, రాత్రుళ్ళు మాత్రం శ్రీ రామకృష్ణులు  దేహం మనస్సు ధ్యాస లేకుండా గాఢమైన నిర్వికల్ప సమాధిలో ఉంటారు'.



Sadguru Nannagaru quotes RK's preaching stop saying I and start saying thou


నేను అనడం మానేసి నువ్వు అనడం నేర్చుకోండి అన్న రామకృష్ణుల ప్రబోధన సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Sri Ramakrishna said: ' All of you are frequently using the word 'I'. I am sick with listening to the word 'I.' Stop saying 'I' and start saying 'Thou'. If you constantly think of 'I', how can you get released from it? What is Jnana? Realizing that you are not the one you refer to as 'I' (the body bound I) is Jnana. We are a machine, and God is its operator. We are puppets, and God is our director. Leaving out the director, we are more focused on puppets'.



శ్రీ రామకృష్ణులు అన్నారు: ' అస్తమానం నేను నేను అంటున్నారు. ఈ 'నేను' గొడవ వినలేకపోతున్నాను. నేను అనడం వదిలేసి 'నువ్వు, నువ్వు (అంటే భగవంతుడే కర్త) అనడం నేర్చుకోండి. అస్తమానం నేను ని తలపెట్టుకుంటే అందులోనుంచి బయటకు ఎలా వస్తావు? జ్ఞానం అంటే ఏమిటి? ఏదైతే 'నేను, నేను' (దేహగతమైన నేను) అని అంటున్నావో అది నువ్వు కాదు అని తెలుసుకోవడమే జ్ఞానం. మనం యంత్రాలము, భగవంతుడు యంత్రాన్ని ఆడించేవాడు. మనం కీలుబొమ్మలం. ఈ కీలుబొమ్మలను ఆడించేవాడు భగవంతుడు. బొమ్మలను ఆడించేవాడిని వదిలేసి మీరు బొమ్మలను పట్టుకుంటున్నారు'.



Sadguru Nannagaru quotes immortal utterances of Sri Ramakrishna and Matur Babu about each other

శ్రీ రామకృష్ణులు మరియు మధుర బాబు ఒకరిని గూర్చి ఒకరు పలికిన మాటలు తెలిపిన సద్గురు శ్రీ నాన్నగారు





Rani Rasmani did not have any sons. So her first son-in-law, Mathur Babu, took charge of her entire properties after her death. Mathur Babu said: ' I may give up my total assets or surrender all the bank accounts in Sri Ramakrishna's favor, or Sri Ramakrishna may get international fame. Still, Sri Ramakrishna would never give up his dispassion'. Sri Ramakrishna said: ' Mathur Babu, I am aware of all your weaknesses. I love you, including your flaws'.

రాణి రాసమణికి కొడుకులు లేనందు వలన ఆవిడ తదనంతరం మొదటి అల్లుడైన మధుర బాబు ఆవిడ ఆస్తులపైన పెత్తనం చేసేవాడు. మధుర బాబు అనేవాడు: ' నా ఆస్తి అంతా ధారపోసినా, నా బ్యాంక్ అకౌంట్స్ స్వాధీనం చేసినా, ఎనలేని ఖ్యాతి వచ్చినా, శ్రీ రామకృష్ణులు తమ వైరాగ్య భావాన్ని వదలరు'. శ్రీ రామకృష్ణులు అన్నారు: 'మధుర బాబూ, నీ బలహీనతలేమిటో నాకు తెలుసు. నీ బలహీనతలన్నిటినీ కలుపుకొని నేను నిన్ను ప్రేమిస్తున్నాను'.



Sadguru Nannagaru quotes Sri Ramakrishna's dispassionate answer when pointed to a beautiful building


అందమైన భవనం చూపినప్పుడు శ్రీ రామకృష్ణుల వైరాగ్యపూరిత సమాధానం సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో



Once, Sri Ramakrishna was traveling along with his nephew. Pointing to the Bengal Governor's house, the nephew said: ' Uncle, look at the beauty of this building'. Then Sri Ramakrishna replied: ' All these are transient. What is meant by a building? It is merely placing brick upon brick. Why do you expect me to get amazed looking at this brick upon brick?'



ఒకసారి శ్రీ రామకృష్ణులు మరియు ఆయన మేనల్లుడు కలిసి ప్రయాణం చేస్తుండగా, మేనల్లుడు బెంగాల్ గవర్నర్ ఇల్లు చూపిస్తూ 'మామయ్యా , మామయ్యా ఆ భవనం యొక్క అందాలను చూడు' అంటే శ్రీ రామకృష్ణులు అన్నారు: ' ఇవన్నీ మూడునాళ్ళ ముచ్చటే. భవనం అంటే ఏమిటి? ఇటుక మీద ఇటుక పేర్చడం, అంతే. దాన్ని చూసి ఆశ్చర్యపొమ్మంటావు ఏమిటి?'



Sadguru Nannagaru quotes Sri Ramakrishna's example regarding how to concentrate on God


భగవంతునిపై ధ్యాస ఎలా ఉండాలో తెలుపుటకు శ్రీ రామకృష్ణుల ఉదాహరణ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో






Lord Krishna said in the Gita: 'Though your hands may be working or legs walking, ensure that your complete focus is upon Me.' In this context, Sri Ramakrishna gave an example stating: ' Previously, when there were no taps, people used to fetch water from a nearby river. Though they chatted while carrying their water-filled pots on their heads, their full concentration used to be on their pot so that it did not fall and break. Likewise, though your hands and legs are at work, your concentration should be on God'.

భగవద్గీతలో కృష్ణుడు అన్నాడు: 'చేతులు పనిచేస్తున్నా, కాళ్ళు నడుస్తున్నా, నీ మనస్సు నా ధ్యాసలోనే ఉండాలి'. దీనికి శ్రీ రామకృష్ణులు ఒక ఉదాహరణ చెబుతూ అన్నారు: 'పూర్వం కుళాయులు లేనప్పుడు, చెరువుల దగ్గరికి వెళ్లి బిందలతో నీళ్లు ముంచుకొని, ఆ బిందెను తలపై పెట్టుకుని తెచ్చుకునేవారు. దారి పొడుగునా కబుర్లు చెప్పుకుంటూ వస్తున్నా, వారి ధ్యాసంతా బిందె క్రిందపడకూడదని బిందె మీదే ఉండేది. అలాగే మీ చేతులు కాళ్ళు పనిచేస్తున్నా, మీ మనస్సును భగవంతునికి అర్పించాలి'.



Sadguru Nannagaru describes the divine love of Sri Ramakrishna for his 16 disciples

తమ 16 శిష్యుల పట్ల శ్రీ రామకృష్ణుల దివ్యప్రేమను వర్ణించిన సద్గురు శ్రీ నాన్నగారు



As the 16 disciples delayed in their arrival, Sri Ramakrishna used to shout out: 'Oh! boys, where are you? Have you forgotten our relationship in the past lives? Come here; Come to me'. It is Divine love. Unable to understand this divine love, people presumed that Sri Ramakrishna has become mad.



శ్రీ రామకృష్ణులు తమ 16 మంది శిష్యుల తమ వద్దకు ఇంకా రాలేదని ఇలా అరిచేవారు: 'ఓ బాయ్స్! మీరు ఎక్కడ ఉన్నారు? మన పూర్వ జన్మ సంబంధం మరచిపోయారా? ఇక్కడకి రండి; నా దగ్గరికి రండి'. అది దివ్యమైన ప్రేమ. ఆ దివ్యప్రేమ అర్థం అవ్వక, లౌకికులు శ్రీ రామకృష్ణులకు పిచ్చి పట్టింది అని అనుకునేవారు.



- Sadguru Nannagaru’s anugraha prasangam at Sri Ramakrishna Bhavaprachara Samithi
- శ్రీ రామకృష్ణ భావప్రచార సమితి లో సద్గురు శ్రీ నాన్నగారు చేసిన అనుగ్రహ ప్రసంగం

- Sadguru Sri Nannagaru on Sri Ramakrishna Paramahamsa
- శ్రీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ ప్రసంగం

- Sadguru Nannagaru chanting Sri Ramakrishna namam
- శ్రీ రామకృష్ణ నామం చేసిన సద్గురు శ్రీ నాన్నగారు

- Sadguru Nannagaru : Life and Teachings of Sri Ramakrishna Paramahamsa
- శ్రీ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర మరియు బోధనలు సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ ప్రసంగం

- Sadguru Nannagaru : Life and Teachings of Swami Vivekananda
- స్వామి వివేకానంద జీవిత చరిత్ర మరియు బోధనలు సద్గురు శ్రీ నాన్నగారి  అనుగ్రహ ప్రసంగం

- Sadguru Nannagaru describes Swami Vivekananda
- స్వామి వివేకానంద వివరణ సద్గురు శ్రీ నాన్నగారి మాటల్లో

- Sadguru Nannagaru on Swami Vivekananda and a Song on Swamiji
- స్వామి వివేకానంద గూర్చి సద్గురు నాన్నగారి వివరణ మరియు స్వామీజీ మీద ఒక పాట

- Sadguru Nannagaru describes the devotion of Swami Turiyananda
- స్వామి తురీయానంద భక్తిని వివరించిన సద్గురు శ్రీ నాన్నగారు